APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జననాడు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా, మండలాల వారీగా విలేఖర్లుగా పని చేయడానికి అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176

సంపుటి :01 సంచిక : 137 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజిలు : 08, వెల. 1రూ/ బుధవారం-27 - మే - 2026

Published From : 'Anantapuram, Kurnool ,VishakaPatanam, East Godavari, , , Guntur, Prakasam, Nellore, ,, Kadapa, THIRUPATHI

## జగన్ ది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే అన్న జనార్ధన్ రెడ్డి



రాజారెడ్డికి ఉండే క్రూరత్వం జగన్ కు వచ్చిందని వ్యాఖ్య

జగన్ ఇంకా బెదిరించే స్వభావంతోనే మాట్లాడుతున్నారని మండిపాటు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమి, వైసీపీ మధ్య ఆరోపణల పర్వం మరింత వేడెక్కింది. వైసీపీ అధినేత జగన్ రాజకీయ శైలిపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలోని గ్రామాల్లో ఎన్ని రాజకీయ హత్యలు జరిగాయో తమ వద్ద పూర్తి వివరాలు ఉన్నాయని, వాటన్నింటినీ ఆధారాలతో సహా నిరూపిస్తామని మంత్రి సవాల్ విసిరారు. జగన్ హయాంలో సాగిన అరాచకాలను, ఫ్యాక్షన్ ధోరణిని భరించలేకనే రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో వైసీపీ 151 సీట్ల నుంచి కేవలం 11 స్థానాలకు పరిమితం చేసి గట్టి బుద్ధి చెప్పారని జనార్దన్ రెడ్డి గుర్తుచేశారు. మిగతా..2లో

## తెలంగాణాను రుతుపవనాలు తాకేది అప్పుడే!



ఈఏడాది తెలంగాణలో వానాకాలం ఆలస్యంగా ప్రారంభం కానుంది.

భారత వాతావరణ శాఖ ఇచ్చిన తాజా అంచనాల ప్రకారం, నైరుతి రుతుపవనాలు జూన్ 5వ తేదీ తర్వాతే రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశం ఉంది.

హైదరాబాద్ : పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో పరిస్థితులు ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రుతుపవనాల కదలికల మందగింపు ముందుగా వచ్చిన అంచనాలలో మే నెల చివరి వారంలోనే రుతుపవనాలు దక్షిణ భారతదేశాన్ని తాకి, తెలంగాణను వర్షాలతో తడిపేస్తాయని వాతావరణ శాఖాధికారులు భావించారు. కానీ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఆశించిన వేగాన్ని చూపడం లేదు. ఎల్‌నినో ప్రభావం వల్ల రుతుపవనాల కదలికలు మందగించాయి. దీంతో జూన్ 5 నుంచి 10వ తేదీ మధ్యలో మిగతా..2లో

## స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలపై సీఎం చంద్రబాబు సమీక్ష.. వ్యవసాయ అనుబంధ రంగాలపై కీలక చర్చ




- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.
- 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా ప్రాథమిక రంగ అభివృద్ధికి సంబంధించిన ఆరు కీలక మిషన్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

అమరావతి, మే 26 : ఏపీ నారా చంద్రబాబు నాయుడు (AP CM Chandrababu Naidu) (మంగళవారం) అమరావతిలోని

## మే 27, 28 తేదీల్లో... టీడీపీ సరికొత్త

# మహానాడుకు సర్వం సిద్ధం

- ఈసారి భౌతికంగా కాకుండా హైబ్రిడ్ పద్ధతిలో డిజిటల్ వేదికగా ఏర్పాటు
- మంగళగిరి కేంద్ర కార్యాలయం నుంచి 1,848 క్లస్టర్లకు అనుసంధానం
- 'స్త్రీశక్తి' ప్రధాన ఇతివృత్తంగా జరగనున్న ఈ ఏడాది మహానాడు
- ప్రధాని మోదీ పిలుపు మేరకు ఖర్చులు తగ్గించి, నిధులు పార్టీకి వినియోగం




అమరావతి : తెలుగుదేశం పార్టీ ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'మహానాడు' కార్యక్రమం ఈసారి సరికొత్త రూపంలో జరగనుంది. దేశ రాజకీయాల్లోనే ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుడుతూ, మే 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్ మహానాడు' నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ కేంద్ర కార్యాలయం వేదికగా జరగనున్న ఈ కార్యక్రమాన్ని, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,848 క్లస్టర్లకు డిజిటల్ సాంకేతికత ద్వారా అనుసంధానించి, లక్షలాది మంది కార్యకర్తలను భాగస్వాములను చేయనున్నారు. 'స్త్రీశక్తి'ని ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని ఈ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగతా..2లో

## మోదీపై శివరాజ్ సింగ్ చౌహాన్ పుస్తకం.. ఢిల్లీలో ఆవిష్కరణకు హాజరైన మంత్రి లోకేష్




- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పుస్తకావిష్కరణ కార్యక్రమం
- ప్రధాని మోదీతో తన అనుభవాలపై 'అప్నాపన్' పేరుతో రచన
- ఢిల్లీలో జరిగిన ఈ వేడుకకు హాజరైన ఏపీ మంత్రి నారా లోకేష్
- మాజీ ప్రధాని దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ఆవిష్కరణ
- కార్యక్రమంలో పలువురు జాతీయ నేతలను కలిసిన లోకేశ్

## కర్నాటక సీఎం మార్పుపై తేల్చేసిన కాంగ్రెస్





- పార్టీ ఆదేశాల మేరకు ఇవాళ ఢిల్లీ వెళ్లిన ఇద్దరికీ అధిష్టానం నేతలు షాకిచ్చారు.
- కర్నాటకలో త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై వీరిద్దరితో మాట్లాడారు.

ఢిల్లీ : కర్నాటకలో ముఖ్యమంత్రి సిద్దరామయ్యను మారుస్తారా లేదా అన్న దానిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇవాళ క్లారిటీ ఇచ్చేసింది. నిన్న ఉన్నట్లుండి హఠాత్తుగా

## భారత్ , అమెరికా మధ్య ల్యాండ్ మార్క్ డీల్ - కీలక ఖనిజాలు, అరుదైన లోహాల సరఫరాపై ఒప్పందం ఖరారు

వ్యూహాత్మక ఖనిజాలు, రేర్ ఎర్త్ సప్లై చైన్ల రక్షణ కోసం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్న భారత్, అమెరికా



ఢిల్లీ : వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాల మైనింగ్ , ప్రాసెసింగ్ , వాటి సురక్షిత సరఫరాలే లక్ష్యంగా భారత్ -అమెరికాలు మంగళవారం చారిత్రాత్మక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయంగా తీవ్రమైన పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈ ఒప్పందానికి అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్ .జైశంకర్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు, అలాగే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ మైలురాయి లాంటి ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు. ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, "వ్యూహాత్మక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్ ), అరుదైన లోహాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ) మైనింగ్ , ప్రాసెసింగ్ , వాటి సరఫరాలను సురక్షితం చేసేందుకుగాను ఈ రోజు భారత్-అమెరికా ద్వైపాక్షిక ఫ్రేమ్ వర్క్ పై సంతకాలు చేస్తున్నాము" అని ప్రకటించారు. క్వాడ్ సమావేశంలోనూ ఈ అంశంపై చర్చించామని ఆయన గుర్తు చేశారు. ఈ అరుదైన వనరులను సురక్షితం చేసుకోవడం అనేది అత్యంత కీలకమైన విషయమని అన్నారు. ఇది ద్వైపాక్షికంగా అయినా, క్వాడ్ వేదిక ద్వారా అయినా లేదా ఒకే రకమైన ఆలోచనలు గల దేశాల విస్తృత కూటమి ద్వారా అయినా సరే, వీటిని సురక్షితం చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కి చెప్పారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కేవలం మైనింగ్ , ప్రాసెసింగ్ లకే పరిమితం కాకుండా, రీసైక్లింగ్ కు కూడా విస్తరిస్తామని జైశంకర్ వెల్లడించారు. వీటిపై ఇరుదేశాలు పెట్టుబడులను కూడా పెంచుతాయని స్పష్టం చేశారు. "ఈ ఒప్పందం ఒక స్థిరమైన, వైవిధ్యభరితమైన సప్లై చైన్ లను బలోపేతం చేస్తుంది. మిగతా..2లో

## కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

- దిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం
- కీలక నిర్ణయం తీసుకున్న క్వాడ్ సభ్యదేశాలు
- రేర్ మినరల్స్ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం కోసం 20 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నిర్ణయం



ఢిల్లీ : కేంద్రీకృత ప్రపంచ సరఫరా నెట్‌వర్క్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా క్వాడ్ దేశాలు (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించేందుకు ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ఆవిష్కరించాయి. ఈ మేరకు భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ సంయుక్తంగా 'క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను విడుదల చేశాయి.

### ఫ్రేమ్‌వర్క్‌లో కీలక అంశాలు

ఈ ఫ్రేమ్‌వర్క్ అధునాతన సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధన వ్యవస్థలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, టెలీ కమ్యూనికేషన్లు, రక్షణ రంగ తయారీకి అవసరమైన కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి, పునరుద్ధరణలో సహకారానికి ఒక విస్తృతమైన మార్గసూచిగా మారనుంది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత, ఇంధన సమస్యలపై క్వాడ్ విదేశాంగ మంత్రులు దిల్లీలో సమావేశమై చర్చలు జరిపిన అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది. మిగతా..2లో

## 100 రోజుల్లోపే రూ.840 కోట్ల నిధులు.. మాట తప్పలేదన్న బండి సంజయ్




- ఎన్నికలు ముగిసిన 100 రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.840 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు వెల్లడించారు.
- ప్రతిపాదనలు పంపిన 48 గంటల్లోనే ఢిల్లీలో మీటింగ్ ఏర్పాటు చేసి, కేంద్ర బృందాన్ని కరీంనగర్‌కు పంపేలా చేశానని చెప్పారు

గత మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక బాధ్యత తీసుకుంటానని వాగ్దానం చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, తన మాటను నిలబెట్టుకున్నట్లు ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన 100 రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.840 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మరియు కేంద్ర మంత్రి కట్టర్‌లకు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించిందని చెప్పారు.

## సింగరేణిపై కాంగ్రెస్ అక్రమాలు

# మరిన్ని బయటపెడతా

- ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు.
- తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
- ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు.
- 'కాంగ్రెస్ హఠావో - సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు.



హైదరాబాద్, మే 26: శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా కలెక్టర్ ఉన్నాడా అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. మిగతా..2లో

## పంట అవశేషాలను కాల్చొద్దు



- పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.
- పంట వ్యర్థాలను భూమిలో కలియదున్నాలని సూచించిన మంత్రి.. అవశేషాల దహనం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

హైదరాబాద్: రైతులు పంట అవశేషాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం పూర్తిగా దెబ్బతింటుందని, మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణాను రుతుపవనాలు తాకేది అప్పుడే!

రాష్ట్రంలోకి రుతుపవనాలు రావడం జరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది రుతుపవనాల రాకలో జాప్యం గత సంవత్సరం మే 24న కేరళ తీరాన్ని తాకిన రుతుపవనాలు మే 31 నాటికి తెలంగాణను చేరుకున్నాయి. అయితే ఈ ఏడాది అదే తరహాలో రుతుపవనాల ఎంట్రీ లేదు. రుతుపవనాల రాక ఆలస్యం కావడం వల్ల జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వర్షపాతం కూడా ప్రభావితం కావచ్చని వాతావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఈ ఏడాది దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ×వీణ ఇప్పటికే ప్రకటించింది. రాష్ట్రంలో ఖరీఫ్ పంటల సాగు ఆధారపడి ఉండటం వల్ల వ్యవసాయ రంగం మీద తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. రైతులు ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సాగు మొదలు పెట్టటం, నీటి నిర్వహణ వంటి అంశాల్లో జాగ్రత్త వహించాలని సూచించారు.

బక్రీద్ వేళ గొర్రెలు, మేకల అమ్మకందారులు తస్మాత్ జాగ్రత్త!

ఎల్‌నినో ప్రభావం జాగ్రత్తగా గమనిస్తున్న వాతావరణ శాఖ అధికారులు

సాధారణంగా కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత ఐదు రోజుల్లో రాయలసీమ, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో వర్షాలు కురవడం మొదలవుతుంది. ఈ ఏడాది కూడా అదే తరహాలో జరిగే అవకాశం ఉంది. అయితే ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆలస్యం అనివార్యమైంది. వాతావరణ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. రైతులు, సామాన్య ప్రజలు తాజా వాతావరణ నివేదికలను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రుతుపవనాలు ఆలస్యంగా వస్తే, తర్వాతి నెలల్లో మంచి వర్షాలు కురుస్తాయా లేదా అన్నది కాస్త ఆందోళన కలిగించే అంశం.

## మోదీపై శివరాజ్ సింగ్ చౌహాన్ పుస్తకం.. ఢిల్లీలో ఆవిష్కరణకు హాజరైన మంత్రి లోకేష్

ఢిల్లీ : కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత అనుబంధం, అనుభవాల గురించి వివరిస్తూ చౌహాన్ 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్సెస్ విత్ నరేంద్ర మోదీ' పేరుతో ఈ పుస్తకాన్ని రాశారు. ఢిల్లీలోని పూసాలో ఉన్న ఐకార్ క్యాంపస్‌లో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ వేడుకలో ఏపీ మంత్రి నారా లోకేష్ పాల్గొని పలువురు జాతీయ స్థాయి నేతలను కలిశారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ సీనియర్ నేతలు, సాహితీవేత్తలు హాజరయ్యారు. ప్రధాని మోదీ నాయకత్వ లక్షణాలు, ఆయన వ్యక్తిత్వం, ప్రజలతో మమేకమయ్యే తీరును ఈ పుస్తకం చక్కగా వివరిస్తుందని వక్తలు ప్రశంసించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన టీడీపీ తరపున లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## జగన్ ది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే అన్న జనార్ధన్ రెడ్డి

దేశంలో ప్రధానమంత్రికి కూడా లేని విధంగా తన చుట్టూ ఇనుప కంచెలు, అసాధారణమైన భారీ భద్రతను ఏర్పాటు చేసుకున్న జగన్... ఎంతటి తీవ్ర అభద్రతా భావంతో బతుకుతున్నారో అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. నాటి వైఎస్ రాజారెడ్డిలో ఉండే క్రూర స్వభావాలన్నీ ఇప్పుడు జగన్‌కు వచ్చాయని మంత్రి దుయ్యబట్టారు. 11 సీట్లకు పడిపోయినా జగన్ ఇంకా బెదిరించే స్వభావంతోనే మాట్లాడుతున్నారని, రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలను, పెట్టుబడిదారులను భయపెట్టేలా ఆయన ధోరణి ఉందని మండిపడ్డారు. దాదాపు 28 సంవత్సరాల క్రితం జరిగిన రాజారెడ్డి హత్య గురించి జగన్ ఇప్పుడు కొత్తగా మాట్లాడటాన్ని మంత్రి తప్పుపట్టారు. "గత ఐదేళ్లు మీరే అధికారంలో ఉన్నారు కదా.. మరి మీ ప్రభుత్వంలో మీ కుటుంబంలో జరిగిన హత్యలపై ఎందుకు పూర్తిస్థాయి విచారణ జరిపించి నిజాలు తేల్చలేదు?" అని జగన్‌ను నిలదీశారు. ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ఎంతో ప్రశాంతంగా సాగుతోందని, ప్రజల్లో శాంతిభద్రతలపై నమ్మకం పెరిగిందని స్పష్టం చేశారు. అలాగే, వాస్తవాలు రాస్తున్న పత్రికా ప్రతినిధులపై వైసీపీ శ్రేణులు దాడులకు తెగబడటం పట్ల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలపై సీఎం చంద్రబాబు సమీక్ష.. వ్యవసాయ అనుబంధ రంగాలపై కీలక చర్చ

తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా ప్రాథమిక రంగ అభివృద్ధికి సంబంధించిన ఆరు కీలక మిషన్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల పనితీరు, భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు చర్చించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నమోదవుతున్న వర్షపాతం పరిస్థితులు, సాగునీటి లభ్యత, రైతులకు విత్తనాల పంపిణీ, పంటల ప్రణాళిక వంటి అంశాలపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ, ఎగుమతుల అవకాశాలపై కూడా సమావేశంలో చర్చించారు. రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని అధికారులు వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## కర్నాటక సీఎం మార్పుపై తేల్చేసిన కాంగ్రెస్

ఆయన్ను, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను ఢిల్లీకి రావాలని అధిష్టానం నుంచి ఆదేశాలు రావడంతో కర్నాటకలో సీఎం మార్పు తప్పదన్న ఊహాగానాలు వెలువడ్డాయి. పార్టీ ఆదేశాల మేరకు ఇవాళ ఢిల్లీ వెళ్లిన ఇద్దరికీ అధిష్టానం నేతలు షాకిచ్చారు. నిన్న అజెండా కూడా ఏంటో చెప్పకుండా ఢిల్లీకి రావాలని ఆదేశాలు రావడంతో తన పీఠానికి ముప్పు తప్పదన్న టెన్షన్ లో ఉన్న సీఎం సిద్దరామయ్యతో పాటు ఈసారి కచ్చితంగా తనకే పగ్గాలు ఇచ్చేస్తారని భావించి హస్తిన వెళ్లిన డీకే శివకుమార్ ఇద్దరినీ ఇతర నేతలతో కలిపి కూర్చోబెట్టి అధిష్టానం పెద్దలు చర్చించారు. కర్నాటకలో త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై వీరిద్దరితో మాట్లాడారు. అనంతరం ఇద్దరికీ భోజనాలు పెట్టి పంపేశారు. దీంతో వీరిని ఢిల్లీకి పిలిపించింది కర్నాటకలో సీఎం మార్పు గురించి కాదని, రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక గురించి మాత్రమేనని అర్థమైంది. సమావేశం ముగిసిన అనంతరం సిద్ధరామయ్య, శివకుమార్ ఇద్దరి సమక్షంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. చర్చలు కేవలం జూన్ 18న జరగనున్న రాజ్యసభ ఎన్నికల గురించే జరిగాయని ప్రకటించారు. దీంతో కర్నాటకలో సీఎం పీఠం మార్పుపై గత 24 గంటల్లో వచ్చిన ఊహాగానాలు అన్నీ ఒట్టివే అని తెలిపోయింది. మరోవైపు రాష్ట్రంలో కేబినెట్ మార్పులపైనా ఇవాళ చర్చ జరుగుతుందని భావించినా కేవలం రాజ్యసభ సీట్లకు అభ్యర్థుల ఎంపికకే ఈ భేటీని అధిష్టానం పరిమితం చేసినట్లు సమాచారం.

## సింగరేణిపై కాంగ్రెస్ అక్రమాలు మరిన్ని బయటపెడతా: హరీష్ రావు

ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో – సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## సైన్యంలో చేరితే రూ.1.33 కోట్ల రుణం నుంచి విముక్తి కల్పిస్తాం

సైన్యంలో చేరితే రూ.1.33 కోట్ల రుణం నుంచి విముక్తి కల్పిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. అతి చిన్నదేశమైన ఉక్రెయిన్‌తో గత నాలుగేళ్లుగా రష్యా యుద్ధం కొనసాగిస్తోంది. ఈ యుద్ధంలో రష్యా అనేక మంది సైన్యాన్ని కోల్పోయింది. దీంతో సైన్యంలో కొత్తగా యువతను చేర్చుకునే అంశంపై దృష్టిసారిస్తోంది. దీంతో సైన్యంలో చేరేవారికి అనేక రకాలైన ప్రోత్సాహకాలను కల్పిస్తోంది. ఇందులోభాగంగా, సైన్యంలో చేరే యువత కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ (సుమారు రూ.1.33కోట్లు) వరకు రుణం నుంచి విముక్తి కలిగిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన నిర్ణయంపై అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసినట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. అయితే, మే 1వ తేదీకి ముందు రుణాలు ఉన్న వారికి మాత్రమే వర్తిస్తుందని సమాచారం. కొత్తగా సైన్యంలో చేరాలనుకునే వారు కనీసం ఏడాది పాటు కొనసాగుతానని హామీ ఇవ్వాల్సి ఉంటుందని తాజా నిబంధనల్లో పేర్కొన్నారు. రష్యా – ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘకాలంగా జరుగుతోన్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో ఇటీవల కొన్ని ప్రయత్నాలు జరిగాయి. ఇరువర్గాలతో కలిపి శాంతి చర్చలు జరిపినప్పటికీ.. అవి మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ తరుణంలో తన బలగాలను పెంచుకునేందుకు క్రెమ్లిన్ అనేక చర్యలు చేపడుతోంది. యుద్ధంలో పాల్గొనేవారికి భారీ మొత్తంలో నగదు చెల్లింపులు,

# మే 27, 28 తేదీల్లో... టీడీపీ సరికొత్త మహానాడుకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

ప్రధాని పిలుపుతో ప్రణాళికలో మార్పు

వాస్తవానికి ఈ ఏడాది మహానాడును నెల్లూరులో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని టీడీపీ మొదట ప్రణాళిక రచించింది. అయితే, పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశ పౌరులు ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకున్నట్లు పల్లా శ్రీనివాస రావు వివరించారు. దేశ యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకుని, భారీ ఖర్చుతో కూడిన భౌతిక కార్యక్రమాన్ని రద్దు చేసుకుని, హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఆదా అయిన నిధులను పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. ఈ నిర్ణయం దేశం కోసం టీడీపీ వేస్తున్న డిజిటల్ అడుగులకు నిదర్శనమని ఆయన అభివర్ణించారు.

లోకేష్ మార్క్.. డిజిటల్ విప్లవం

ఈ హైబ్రిడ్ మహానాడు ఆలోచన వెనుక పార్టీ యువ నాయకుడు, హార్వర్డ్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నారా లోకేష్ దార్శనికత ఉందని పల్లా తెలిపారు. ఆయన అనుభవం, సాంకేతిక పరిజ్ఞానంతో తెలుగుదేశం పార్టీని డిజిటల్ యుగంలోకి నడిపిస్తున్నారని కొనియాడారు. సుమారు రెండు వేల క్లస్టర్ల ద్వారా లక్షలాది మంది కార్యకర్తలను ఏకకాలంలో అనుసంధానించడం ఒక ప్రాంతీయ పార్టీకి రికార్డు అని, ఇది దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ నిర్వహించనున్న ఈ హైబ్రిడ్ మహానాడుపై ఇతర రాజకీయ పార్టీల్లోనూ తీవ్ర ఆసక్తి నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు.

### హైబ్రిడ్ మహానాడు ఇలా..

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు, నారా లోకేష్ సహా ముఖ్య నేతలు పరిమిత సంఖ్యలో భౌతికంగా పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 1,848 క్లస్టర్ల వద్ద భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి, కేంద్ర కార్యాలయంలో జరిగే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ప్రతి క్లస్టర్ నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలు, నేతలు నేరుగా చంద్రబాబు, లోకేష్‌లతో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. దీనివల్ల ప్రతి కార్యకర్త నేరుగా మహానాడులో పాల్గొన్న అనుభూతి పొందుతాడని పార్టీ భావిస్తోంది. గతంలో వేలాది మంది మాత్రమే పాల్గొనే అవకాశం ఉండగా, ఈసారి లక్షలాది మందికి మహానాడు చేరువ కానుంది.

స్త్రీశక్తి, ఇతర అంశాలపై చర్చ

ఈ ఏడాది మహానాడులో 'స్త్రీశక్తి' ప్రధాన అంశంగా ఉండనుంది. మహిళా సంక్షేమం కోసం టీడీపీ గతంలో చేసిన కృషి, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించనున్నారు. దీంతో పాటు 'కాక్రోచ్ జనతాపార్టీ' వంటి రాజకీయ అంశాలు, ఆరోగ్యకరమైన సోషల్ మీడియా వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై కూడా చర్చలు, తీర్మానాలు ఉంటాయని పల్లా శ్రీనివాస రావు తెలిపారు.

### సర్వం సిద్ధం.. కట్టుదిట్టమైన ఏర్పాట్లు


ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహానాడు కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి క్లస్టర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, 'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' గీతాలాపనతో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, గత 10 రోజులుగా తాను కేంద్ర కార్యాలయం నుంచే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నానని పల్లా వివరించారు. కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, తెలుగు జాతి గర్వించే ఈ పసుపు పండుగను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

మొదటి పేజీ తరువాయి

**దిల్లీలో క్వాడ్ సమావేశం**

కాగా, దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశం మంగళవారం జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాకు చెందిన విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రపంచ ఇంధన పరివర్తన, ఉన్నత సాంకేతిక పరిశ్రమలకు కీలకమైన లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్ వంటి అరుదైన ఖనిజాల లభ్యతకు సంబంధించి సరఫరా గొలుసులోని బలహీనతలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ పోటీపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో 'క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను నాలుగు దేశాలు విడుదల చేశాయి. ఈ ఫ్రేమ్‌వర్క్ కింద క్వాడ్ భాగస్వాములు ఆర్థిక



విధాన సాధనాలు, వ్యూహాత్మక పెట్టుబడులు ద్వారా సురక్షితమైన, వైవిధ్యమైన, న్యాయమైన ఖనిజ మార్కెట్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుగల ఆర్థిక యంత్రాంగాలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించాలనే ప్రతిపాదన ఈ చొరవలో ఒక ప్రధానాంశంగా ఉంది. రుణ సాయం, హామీలు, బీమా, ఈక్విటీ భాగస్వామ్యం, వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాణిజ్య ఆఫ్టేక్ ఏర్పాట్లు ఉండవచ్చని ఫ్రేమ్‌వర్క్ తెలియజేస్తోంది.క్వాడ్ దేశాలు 'క్వాడ్ నెక్సస్' ఉన్న ప్రాజెక్టులను గుర్తించి, వాటికి మద్దతు ఇవ్వాలని కూడా యోచిస్తున్నాయి. ఈ చొరవ ప్రపంచ కీలక ఖనిజ సరఫరా గొలుసులలో అధిక కేంద్రీకరణను తగ్గించడంతో పాటు, ఇండో-పసిఫిక్ ప్రాంతమంతటా పారిశ్రామిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఫ్రేమ్‌వర్క్ నియంత్రణా సమన్వయం, జాతీయ భద్రతా రక్షణ చర్యలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఫ్రేమ్‌వర్క్‌లో అనుమతులు, లైసెన్సింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం, నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, వనరుల అంచనాలో సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడం వంటి విషయాలలో తాము సహకరించుకుంటామని క్వాడ్ సభ్యదేశాలు తెలిపాయి.

# భారత్ , అమెరికా మధ్య ల్యాండ్ మార్క్ డీల్ - కీలక ఖనిజాలు, అరుదైన లోహాల సరఫరాపై ఒప్పందం ఖరారు

మొదటి పేజీ తరువాయి

అంతేకాదు ఫైనాన్సింగ్ (ఆర్థిక సాయం), వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాల విషయంలో పరస్పరం సహకరించుకోవడానికి మాకు సహాయపడుతుంది" అని జైశంకర్ పేర్కొన్నారు. దిల్లీ-వాషింగ్టన్ మధ్య క్రమంగా బలపడుతున్న భాగస్వామ్యానికి ఈ ఒప్పందమే ఒక నిదర్శనమని జైశంకర్ అన్నారు. "ప్రస్తుత ప్రపంచంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంగా మన మధ్య సహకారం ఎంత బలంగా ఉందో చాటిచెప్పడానికి ఇదొక స్పష్టమైన సంకేతం" అని పేర్కొన్నారు.

**ఇరుదేశాలకు లాభమే!**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, యూఎస్ కు భారతదేశం ఎంతో కీలకమైన భాగస్వామి అని అన్నారు. ఈ ఒప్పందం ఇరుదేశాల బంధానికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. "గడచిన కొద్ది రోజులుగా ఇక్కడ పర్యటిస్తున్న నేను అమెరికా-భారత్ వ్యూహాత్మక కూటమి గురించి, అది అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఎంత ముఖ్యమైనదో నిరంతరం చెబుతూనే ఉన్నాను. ఈ రోజు కుదిరిన ఒప్పందమే దానికి ప్రత్యక్ష నిదర్శనం" అని అన్నారు. భారత్ , అమెరికాలు తమ ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలకు (ఇన్నోవేషన్ ఎకానమీ) అవసరమైన వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాలను, వాటి సరఫరా గొలుసులను సురక్షితం చేయడం ద్వారా సమాన వ్యూహాత్మక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని రూబియో నొక్కి చెప్పారు.

చైనా గుత్తాధిపత్యానికి చెక్

హై-టెక్ ఎలక్ట్రానిక్స్ , క్లీన్ ఎనర్జీ టెక్నాలజీస్ , రక్షణ వ్యవస్థలు, ఈవీ తయారీలో ఈ వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాలు అత్యంత కీలకంగా ఉన్నాయి. ప్రస్తుతం చైనా వీటి గ్లోబల్ ప్రాసెసింగ్ మార్కెట్లో ఏకచ్ఛత్రాధిపత్యం చెలాయిస్తోంది. అందుకే చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి, సప్లై చైన్ లను వైవిధ్యపరచడానికి అంతర్జాతీయంగా జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ చారిత్రాత్మక డీల్‌ను భారత్ -అమెరికాలు కుదుర్చుకున్నాయి.

అది చట్టవిరుద్ధం

మరోవైపు, హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే నౌకలపై ఇరాన్



సుంకాలు విధించేందుకు సిద్ధపడడంపై రూబియో మండిపడ్డారు. ఎలాంటి ఆంక్షలు లేని స్వేచ్ఛా నౌకాయానాన్ని ఆయన డిమాండ్ చేశారు. "హర్మూజ్ జలసంధి అనేది ఎలాంటి సుంకాలు లేకుండా ఉచితంగా తెరచి ఉండాలి. ప్రపంచంలో ఒక్క ఇరాన్ మినహా మరే దేశం కూడా ఈ టోలింగ్ విధానాన్ని అంగీకరించడం లేదు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధి వద్ద జరుగుతున్నది చట్టవిరుద్ధం, నిబంధనలకు విరుద్ధం. అది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని రూబియో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 100 రోజుల్లోపే రూ.840 కోట్లు నిధులు.. మాట తప్పలేదన్న బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

మొండి పట్టుదలతో కేంద్ర పెద్దలను ఒప్పించా: బండి సంజయ్

జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు కష్టపడి ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పంపించడం వల్ల ఫలితాలు వేగంగా వచ్చాయని అభినందించారు. ప్రతిపాదనలు పంపిన 48 గంటల్లోనే ఢిల్లీలో మీటింగ్ ఏర్పాటు చేసి, కేంద్ర బృందాన్ని కరీంనగర్‌కు పంపేలా చేశానని చెప్పారు . కొందరు అధికారులు యూసీఎఫ్ (ఖతీఎుఖఅ జష్టుశ్రీశ్రీవఅస్త్రవ ఖీబఅ(ు) జాబితాలో కరీంనగర్‌కు చోటు దక్కదని అనుకున్నప్పటికీ, తన మొండి పట్టుదలతో కేంద్ర పెద్దలను ఒప్పించి జాబితాలో చేర్పించినట్లు ఎంపీ వివరించారు.

గతంలోనూ వెయ్యి కోట్లకు పైగా నిధులు తెచ్చి అభివృద్ధి

దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే ఆమోదం లభించిన నేపథ్యంలో కరీంనగర్‌ను చేర్చడం మనందరికీ గర్వకారణమని అన్నారు. యూసీఎఫ్ కింద డంపింగ్ యార్డు నిర్మాణం కోసం మాత్రమే



రూ.80 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. గతంలో స్మార్ట్ సిటీ కింద రూ.900 కోట్లు, అమృత్ 1, 2 కింద రూ.277కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. ఈసారి యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలు మార్చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

త్వరలో పనులు మొదలు అవుతాయన్న బండి సంజయ్

శివారు ప్రాంతాల అభివృద్ధి, పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం, అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి పనులు త్వరగా చేపడతామని చెప్పారు. రూ.50 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ ఫండ్‌తో రేపటి నుంచి పనులు ప్రారంభం కానున్నాయి. మరో రూ.50 కోట్ల విడుదల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

తెలంగాణాను రుతుపవనాలు తాకేది అప్పుడే!

ఎన్నికల వరకే రాజకీయాలు, ఎన్నికల తర్వాత అభివృద్ధే లక్ష్యం

తన ఏడేళ్ల ఎంపీ పదవీ కాలంలో రూ.20 వేల కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చినట్లు పేర్కొన్న బండి సంజయ్, శాతవాహన, ఎస్సారార్ కాలేజీలకు హోదా, అంబేద్కర్ స్టేడియం, జమ్మికుంట స్టేడియం, ఉచిత సైకిళ్లు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. ఎన్నికల వరకే రాజకీయాలు, ఎన్నికల తర్వాత అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్‌ను రాష్ట్రంలోనే మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతానని, కేంద్ర పారామిలటరీ ఫోర్సెస్ బెటాలియన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

# పంట అవశేషాలను కాల్చొద్దు

మొదటి పేజీ తరువాయి

నేలలోని పోషకాలు తగ్గిపోవడంతో యూరియా, పురుగుమందుల ప్రభావం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు.

### పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

### యూరియా సరఫరా కేంద్రం పరిధిలోనే

యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల ఆరోపించారు. యుద్ధ ప్రభావంతో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే కేంద్రాన్ని పలుమార్లు కోరినా సరఫరా సమస్య కొనసాగుతోందన్నారు. యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని చెప్పారు.

### పంటల ఎంపికలో జాగ్రత్త



రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న విమర్శలు అన్యాయమని మంత్రి వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణంగా పడే వర్షాలు తగ్గే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు. అందువల్ల రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ రైతులకు భరోసా ఇచ్చే పంటగా మారుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ఆదివాసీలను గౌరవించే సంక్షేమం కావాలి!

ఇటీవల ఒడిశాలో వెలుగుచూసిన ఒక దిగ్భ్రాంతికర సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. జితు ముండా అనే వృద్ధ ఆదివాసీ మరణించిన తన సోదరి ఖాతాలోని కొద్దిపాటి డబ్బు కోసం చివరకు ఆమె అస్థిపంజరాన్ని బ్యాంకు దాకా తీసుకురావాల్సి వచ్చింది. పైకి ఇది సాధారణ బ్యాంకింగ్ సమస్యలా కనిపించినా, వాస్తవానికి ఇది చాలా పెద్ద సంక్షోభానికి సంకేతం. నెలల తరబడి మరణ ధ్రువీకరణ పత్రం రాకపోవడం; ఆధార్ లేకపోవడం వల్ల రేషన్ లభించకపోవడం, వృద్ధాప్య పింఛన్ రాకపోవడం; అడుగడుగునా తమ పేదరికాన్ని, అర్హతను నిరూపించుకోవాల్సిన ఒత్తిడి  ఇవన్నీ కలిసి ఆయన కనీస మానవ గౌరవాన్ని పక్కనపెట్టి వ్యవస్థ ముందుకు రావాల్సిన దయనీయ పరిస్థితిని సృష్టించాయి. ఈ సంక్షోభానికి పరిష్కారం ఆదివాసీలకు హక్కుల ఆధారిత, సార్వత్రిక (యూనివర్సల్) సామాజిక రక్షణను హామీ ఇవ్వడంలోనే ఉంది. సామాజిక సంక్షేమ పథకాల అమలులో రెండు ప్రధానమైన విధానాలు: 'లక్షిత విధానం' 'సార్వత్రిక విధానం' ఉదాహరణకు వృద్ధాప్య పింఛన్లనే తీసుకుంటే 'లక్షిత విధానం'లో 60 ఏళ్లు దాటిన వారిని గుర్తించాక, ప్రభుత్వ డేటాబేస్‌ల ద్వారా వారి ఆర్థిక స్థితిని అంచనా వేస్తారు. ఆదాయపు పన్ను, ఎక్కువ భూమి, నాలుగు చక్రాల వాహనాలు వంటి సంపద సూచికలు లేనివారిని మాత్రమే అర్హులుగా ఎంపిక చేస్తారు. దీనికి భిన్నమైనది 'సార్వత్రిక విధానం'. ఇందులో ప్రభుత్వం 60 ఏళ్లు దాటిన ప్రతి పౌరుడికి బేషరతుగా పింఛన్ అందిస్తుంది. పౌరులందరినీ సామాజిక భద్రతా పరిధిలోకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యం.ప్రస్తుతం చాలా పథకాలు 'పేదరిక ఆధారిత లక్షిత విధానం' పైనే ఆధారపడి నడుస్తున్నాయి. ప్రభుత్వాలు దీనిని 'పరిపాలనా సామర్థ్యం' పేరుతో సమర్థిస్తుంటాయి. నిధుల లీకేజీలు తగ్గించి, ప్రభుత్వ సహాయాన్ని అర్హులుగా గుర్తించిన వర్గాలకే పరిమితం చేయాలనేది వారి వాదన. ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థలు కూడా ఈ విధానాలను ప్రోత్సహిస్తున్నాయి. ప్రభుత్వ సహాయం 'అర్హులకే' పరిమితం కావాలని భావించే సమాజంలోని ప్రభావశీల వర్గాలు కూడా ఈ లక్షిత విధానాలకే మద్దతు ఇస్తున్నాయిసిద్ధాంతపరంగా చూస్తే ఈ 'టార్గెటింగ్' విధానం సరైనదిగానే అనిపించవచ్చు. కానీ ఆచరణలో అది చాలా సంక్లిష్టమైన, భారీ పరిపాలనా యంత్రాంగంగా మారుతోంది. ఎందుకంటే 'నిజమైన పేదలు' ఎవరో గుర్తించడానికి ప్రభుత్వాలు ఇప్పుడు విస్తృతమైన డేటాబేస్‌లు, ఆధార్ అనుసంధానం, బ్యాంక్ లింకింగ్, భూమి రికార్డులు, మొబైల్ నంబర్లు, డిజిటల్ ధ్రువీకరణ వంటి వ్యవస్థలపై ఆధారపడుతున్నాయి. ఫలితంగా సంక్షేమ వ్యవస్థలు ప్రజలకు సహాయం చేసేవిగా కాకుండా, డిజిటల్ ధ్రువీకరణ, అర్హత తనిఖీలపై అధికంగా ఆధారపడే యంత్రాంగాలుగా మారిపోతున్నాయి.ప్రభుత్వాలు టార్గెటింగ్‌ను డబ్బు ఆదా చేసే విధానంగా చూపిస్తుంటాయి. కానీ ఈ భారీ డిజిటల్ డేటాబేస్‌ల నిర్మాణం, నిర్వహణ, ధ్రువీకరణ వ్యవస్థలు, సాఫ్ట్‌వేర్ మౌలిక వసతులపై ప్రజాధనం ఎంత ఖర్చవుతోందో చాలా అరుదుగా చర్చకు వస్తుంది. అంతకంటే ముఖ్యంగా, ఈ క్రమంలో ప్రజలు భరిస్తున్న ఖర్చులు పూర్తిగా కనిపించకుండా పోతున్నాయి. ఆధార్ కేంద్రాలకు ప్రయాణాలు, కోల్పోయే కూలి, ఆహార ఖర్చులు, మధ్యవర్తులకు చెల్లింపులు ఇవన్నీ పేద కుటుంబాల భుజాలపై అదనపు భారంగా మారుతున్నాయి.దీనికి భిన్నంగా, 'యూనివర్సల్' విధానం చాలా సరళమైనది. ఇందులో వ్యవస్థ ప్రధాన లక్ష్యం ప్రజలను వడపోసి తొలగించడం కాదు; అందరినీ రక్షణ పరిధిలోకి తీసుకురావడం. ముఖ్యంగా చారిత్రకంగా వెనుకబడిన సమాజాల విషయంలో, ఈ సార్వత్రిక విధానం మరింత న్యాయసమ్మతమైనది.సాధారణ ప్రజలకే ఈ వ్యవస్థలు ఇంత క్లిష్టంగా మారుతుంటే, ఆదివాసీ సమాజాల విషయంలో పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది. ఎందుకంటే ప్రతి వ్యక్తికి స్థిరమైన డాక్యుమెంట్లు, బ్యాంక్ ఖాతాలు, ఇంటర్నెట్, మొబైల్ కనెక్టివిటీ ఉన్నాయనే ఊహతో డిజిటల్ వ్యవస్థలు పనిచేస్తాయి. కానీ ఆదివాసీల జీవిత వాస్తవాలు చాలా భిన్నంగా ఉంటాయి.గతంలో ఆదివాసీ సంక్షేమం అనగానే షెడ్యూల్డ్ ఏరియాలు, అడవులు, భూమితో ముడిపడి ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. వలసలు, పట్టణీకరణ, సంప్రదాయ జీవనాధారాలు దెబ్బతినడం, ఉపాధి మార్గాలు మారడం ఇవన్నీ కలిసి ఆదివాసీల జీవన భౌగోళికతను మార్చేశాయి. చాలామంది ఆదివాసీలు ఇప్పుడు షెడ్యూల్డ్ ఏరియాలకు వెలుపల, పట్టణాల అంచుల్లో లేదా అనధికారిక కాలనీల్లో అస్థిర జీవితం గడుపుతున్నారు. ఈ మార్పు కేవలం నివాస ప్రాంతాల మార్పుగానే కాక, సంక్షేమ వ్యవస్థలతో వారి సంబంధాన్నే సంక్లిష్టంగా మార్చుతోంది. ప్రస్తుతం అమలవుతున్న 'పేదరిక ఆధారిత లక్షిత విధానాలు' స్థిరమైన చిరునామాలు, భూమి రికార్డులు, ఆధార్ అనుసంధానం, బ్యాంక్ ఖాతాలు వంటి డాక్యుమెంటేషన్‌పై అధికంగా ఆధారపడుతున్నాయి. కానీ వలసలు, అస్థిర జీవన పరిస్థితులు, బలహీనమైన పరిపాలనా గుర్తింపుల కారణంగా అనేక ఆదివాసీ కుటుంబాలకు ఈ డాక్యుమెంట్లను సమకూర్చుకోవడమే కష్టంగా మారుతోంది.ప్రత్యేకంగా యానాది, చెంచు వంటి సమాజాల విషయంలో ఈ సమస్య మరింత తీవ్రమైంది. భూమి, స్థిరమైన ఉపాధి లేకుండా, చెత్త ఏరుకోవడం వంటి అసురక్షిత పనులపై ఆధారపడుతున్న అనేక కుటుంబాలు ప్రభుత్వం ఊహిస్తున్న 'స్థిరమైన పేద కుటుంబం' అనే పరిపాలనా నమూనాలో సరిపోవడం లేదు. ఫలితంగా, అత్యంత అసురక్షిత పరిస్థితుల్లో ఉన్నవారే సంక్షేమ వ్యవస్థలకు దూరమవుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో 'టార్గెటింగ్' కంటే 'యూని వర్సాలిటీ' మరింత కీలకం. సంక్షేమం అనేది భౌగోళికతను కాదు,

# రూబియో రాకతో లాభమెవరికి?

అమెరికా, ఇండియాల మధ్య గతంలో బంధం బలపడినా, ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పటి నుంచి ద్వైపాక్షిక సంబంధాలు వ్యాపార బేరసారాల్లా మారాయి. ఈ మార్పు మన దేశానికే పరిమితం కాదు. మొత్తం ప్రపంచంతో ట్రంప్ సర్కారు వ్యవహార శైలి ఇలాగే ఉంది. ఈ నేపథ్యంలోనే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో 'క్వాడ్' భేటీకోసం భారత్‌కు విచ్చేశారు. ఫలితాల పరంగా రూబియో పర్యటన మిశ్రమ చిత్రాన్ని ఆవిష్కరిస్తోంది. హిందూ-పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో చైనా దూకుడుకు అడ్డుకట్ట వేయాలని గతంలో వ్యూహ రచన చేసిన అమెరికా ఇప్పుడు ఈ ప్రాంతంలో తన వ్యూహాత్మక ప్రాధాన్యాన్ని ఉద్దేశపూర్వకంగా వదులుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో నేడు దిల్లీలో జరగనున్న క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి అమెరికా మంత్రి రూబియో రావడం ఆసక్తి రేపుతోంది. క్వాడ్ భేటీ ఏం సాధిస్తుందనే దానికంటే, భారత్-అమెరికా సంబంధాల భవిష్యత్తు గురించి ఏ విధమైన సంకేతాలు ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ద్వైపాక్షిక బంధం, క్వాడ్‌లోని ఇతర దేశాలతో సంబంధాలు, సమస్యలకన్నా అమెరికా ప్రయోజనాలకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రూబియో భారత పర్యటన సూచిస్తోంది.

ఒత్తిడి పెంచుతున్న అమెరికా

రూబియో ఇండియాలోని ముఖ్యమైన నగరాల్లో పర్యటించారు. ఆయన తన పర్యటనను కోల్‌కతాతో మొదలుపెట్టడం విశేషం. అక్కడ మదర్ థెరీసాకు చెందిన మిషనరీస్ ఆఫ్ చారిటీని సందర్శించారు. ట్రంప్ రిపబ్లికన్ పార్టీకి అమెరికాలోని ఎవాంజెలికల్ వర్గం గట్టి ఓటు బ్యాంకుగా నిలుస్తోంది. మిషనరీస్ ఆఫ్ చారిటీని సందర్శించడం ద్వారా రూబియో ఈ వర్గాన్ని ఆకట్టుకోదలిచారని తెలుస్తోంది. ట్రంప్ పాలనలోని అమెరికా తనకు సొంత ప్రయోజనాలే ముఖ్యమని ఇలా చాటుతోంది. విదేశీ విరాళాలు అందుకోవడానికి ఎఫ్‌సీఆర్ఏ చట్టం కింద లైసెన్సు కోసం మిషనరీస్ ఆఫ్ చారిటీ పెట్టుకున్న దరఖాస్తును 2021లో భారత ప్రభుత్వం నిశితంగా పరీక్షించింది. దీనిపై కొంత నిరసన వ్యక్తమైంది. ఈ ఏడాది చివర్లో అమెరికాలో పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. అందుకే అమెరికాలోని తమ ఓటు బ్యాంకును ఆకట్టుకోవడానికి రూబియో తన భారత పర్యటనను మిషనరీస్ ఆఫ్ చారిటీతో మొదలుపెట్టారు. ఇది అమెరికా దౌత్య విధానంలో మతవిశ్వాసానికి ఉన్న ప్రాముఖ్యాన్ని చాటిచెబుతోంది. ముఖ్యంగా ట్రంప్ జమానాలో ఇది మరింత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రూబియో పర్యటనలో ఇంధన సరఫరా మరొక ముఖ్యమైన అంశం. ఇరాన్ యుద్ధం వల్ల చమురు, గ్యాస్‌ల కోసం కటకటలాడుతున్న ఇండియా తమ దగ్గర నుంచి ఎక్కువ ఇంధనాన్ని కొనుగోలు చేయాలని అమెరికా ప్రతిపాదిస్తోంది. తన ఇంధనంలో 40శాతానికి పైగా దిగుమతి చేసుకునే భారతదేశం ఈ ప్రతిపాదనపై నిర్ణయాన్ని వాయిదా వేయగల స్థితిలో లేదు. ట్రంప్ జమానాలో అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన ఎగుమతిదారుల్లో ఒకటిగా మారింది. పశ్చిమాసియాలో చమురు ఎగుమతిదారులైన తన భాగస్వాములను సైతం వెనక్కునెట్టేస్తోంది. అబ్రహాం ఒప్పందాలు; ఇండియా,




ఇజ్రాయెల్, యూఏఈ, యూఎస్ఏలతో ఐ2యు2 ఏర్పాటు ఈ విశాల వ్యూహంలో అంతర్భాగాలే. అలాగే రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనకూడదని ఐరోపాతోపాటు భారత్ పైనా అమెరికా ఒత్తిడి పెంచుతోంది. దీని కారణంగానే కొన్ని నెలల క్రితం వరకు రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్ ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను చెల్లించాల్సి వచ్చింది. అలాగే భారత్ సహా పలు దేశాలను ఇంధనం కోసం ఇరాన్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలంటూ అమెరికా బలవంతం చేసింది. ఇంధన అవసరం ఉన్న దేశాలను నేరుగా వాషింగ్టన్‌తో అనుసంధానించే సరఫరా గొలుసును స్థాపించాలని ఒక ప్రణాళికను రూపొందించింది. భారత్‌లో రూబియో దౌత్య పర్యటనకు, ఇండియాకు అమెరికా చమురు ఎగుమతుల విస్తరణకు మధ్య సంబంధం ఉంది. వాస్తవంగా ఇంధన అవసరం ఉన్న ఏ దేశానికైనా అది ఎక్కడి నుంచి వస్తుందనే విషయంలో పెద్ద పట్టింపు ఉండనక్కర్లేదు. కానీ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి కోసం ఇతర దేశాలతో భాగస్వామ్యాలను పటిష్ఠం చేసుకుంటున్న భారతదేశానికి అమెరికా విధానాలు ఆటంకం కలిగిస్తున్నాయి. భారత్ దీన్ని అధిగమించడానికి ఇతర దేశాలతో పొత్తులను బలోపేతం చేసుకోకతప్పదు. చాన్నాళ్ల తరవాత క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరుగుతోంది. ప్రాంతీయ బలాబలాల సమతుల్యత కోణం నుంచి చూస్తే ఇది సకాలంలో జరుగుతున్నట్లే లెక్క. అయితే, క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సభ చాలాకాలం ఆలస్యమైంది. అమెరికా తన దృష్టిని పశ్చిమార్ధ గోళంపై కేంద్రీకరించాల్సి రావడమే ఇందుకు కారణం. చైనాతో ఆర్థిక లేదా వ్యూహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి అమెరికా సంప్రదింపులు జరిపిన తరవాత దిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశం అవుతున్నారని గమనించాలి. సయోధ్య కోసం ట్రంప్ ఎంతగా ప్రయత్నించినా అమెరికా-చైనాల మధ్య వివిధ రంగాల్లో పోటీ కొనసాగనుంది. నేడు అనేకానేక దేశాలు బీజింగ్‌తో వ్యాపార, ఆర్థిక, దౌత్య సంబంధాల వృద్ధి కోసం పరుగులు తీస్తున్నాయి. తాజాగా ట్రంప్ కూడా చైనాను సందర్శించి జిన్‌పింగ్‌తో చర్చలు జరిపారు.

సొంత ప్రయోజనాలకే పెద్దపీట

భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్న తరుణంలోనే అమెరికా వైఖరి మారడం సానుకూల పరిణామం కాదు. ఈ మార్పు భారతదేశ ఆర్థికాభివృద్ధికి, ఇతర కీలక రంగాలలో రెండు దేశాల సహకారానికీ, ప్రజల మధ్య సంబంధాలకు విఘాతం కలిగిస్తోంది. అమెరికా స్వప్రయోజనాలను రక్షించుకోవడానికే ఇతర దేశాలతో సంబంధాలు నెరపుతోంది. భారతదేశం దీనికి మినహాయింపు ఏమీ కాదు. ఇండియా కూడా సొంత సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుంటోంది. తన వ్యూహాత్మక, ఆర్థిక అవసరాల కోసం వివిధ దేశాలతో సంబంధాలను బలపరచుకుంటోంది. క్వాడ్‌లో సభ్యులైన జపాన్, ఆస్ట్రేలియాలు కూడా సహజంగానే దేశీయ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తాయి. ఈ నేపథ్యంలో దిల్లీ క్వాడ్ విదేశాంగ మంత్రుల సదస్సు ఏం సాధిస్తుందో చూడాలి.

# రాయలసీమ గడ్డ... రక్షణ రంగ ఉత్పత్తుల అడ్డా!

ఒకప్పుడు కరువు, వలసలు, నిరుద్యోగం అనే పదాలతో గుర్తింపు పొందిన రాయలసీమ ఇప్పుడు కొత్త చరిత్రకు సిద్ధమవుతోంది. పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన జరగడం కేవలం ఒక పరిశ్రమ ప్రారంభం కాదు. ఇది రాయలసీమ భవిష్యత్తును మార్చే సాంకేతిక, పారిశ్రామిక విప్లవానికి నాంది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్ భారతదేశం స్వయంగా అభివృద్ధి చేస్తున్న తొలి ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ కార్యక్రమం కావడం విశేషం.

## పుట్టపర్తి ఎంపికలో వ్యూహాత్మక కారణాలు..

ఇప్పటివరకు అమెరికా, రష్యా, చైనా వంటి కొద్ది దేశాలకే పరిమితమైన ఈ అత్యాధునిక సాంకేతికత ఇప్పుడు భారతదేశంలో, అదీ రాయలసీమ నేలపై రూపుదిద్దుకోబోతోంది. అందుకే ఈ ప్రాజెక్ట్‌ను కేవలం పరిశ్రమగా కాకుండా భారత రక్షణ రంగ చరిత్రలో ఒక కీలక మలుపుగా చూస్తున్నారు. ఇప్పటికే అక్కడ రన్‌వే అందుబాటులో ఉండటం, బెంగళూరులోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీకి సమీపంలో ఉండటం, ఎయిర్ ట్రాఫిక్ రద్దీ తక్కువగా ఉండటం వంటి అంశాలు దీనికి అనుకూలంగా మారాయి. ఫ్లైట్ టెస్టింగ్‌కు అవసరమైన ప్రశాంత వాతావరణం, విస్తారమైన భూములు కూడా పుట్టపర్తికి అనుకూల అంశం నిలిచాయి. దీంతో భవిష్యత్తులో ఇది దేశంలోనే అత్యంత కీలక ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా ఎదిగే అవకాశం కనిపిస్తోంది. ప్రపంచ స్థాయి రక్షణ పరిశోధన సదుపాయాలు రాయలసీమలో ఏర్పడటం ప్రాంత భవిష్యత్తును పూర్తిగా మార్చే పరిణామంగా భావిస్తున్నారు.

## స్థానిక యువతకు భారీగా ఉపాధి!

ఈ ప్రాజెక్ట్ వల్ల స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు వెళ్లాల్సి వచ్చిన యువతకు ఇప్పుడు తమ ప్రాంతంలోనే అవకాశాలు కనిపి స్తున్నాయి. ప్రత్యక్షంగా వేలాది ఉద్యోగాలతో పాటు పరోక్షంగా మరిన్ని అవకాశాలు లభించే అవకాశం ఉంది. యుద్ధ విమానాల తయారీ అంటే కేవలం ఒక




ఫ్యాక్టరీ మాత్రమే కాదు. దాని చుట్టూ వందలాది అనుబంధ పరిశ్రమలు ఏర్పడతాయి. ఎలక్ట్రానిక్ భాగాల తయారీ యూనిట్లు, డ్రోన్ టెక్నాలజీ సంస్థలు, సాఫ్ట్‌వేర్ సపోర్ట్ కంపెనీలు, మెటల్ ఫ్యాబ్రికేషన్ పరిశ్రమలు ఒక్కొక్కటిగా వస్తాయి. దీంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడతాయి.

## రాయలసీమలో పారిశ్రామిక వాతావరణం..

రాయలసీమలో పారిశ్రామిక వాతావరణం పూర్తిగా మారే అవకాశం ఉంది. ప్రపంచ స్థాయి సాంకేతికతకు నిదర్శనం. ఈ పరిణామంలో మరో ముఖ్యమైన అంశం కర్నూలులో ఏర్పాటు కానున్న డ్రోన్ సిటీ. ఎనిమిది కంపెనీలు కలిసి ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నాయి. డ్రోన్ టెక్నాలజీ ఇక యుద్ధరంగానికే పరిమితం కాదు. వ్యవసాయం, వైద్య సేవలు, విపత్తు నిర్వహణ, సరుకు రవాణా వంటి అనేక రంగాల్లో దీని వినియోగం పెరుగుతోంది. భవిష్యత్తులో కర్నూలు దేశ డ్రోన్ హబ్‌గా ఎదిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## దేశ రక్షణ రంగానికి వెన్నెముక..

భారత్ డైనమిక్స్ లిమిటెడ్, హెచ్ఎఫ్‌సిఎల్, అగ్నియాస్త్ర వంటి సంస్థల పెట్టుబడులు కూడా ఆంధ్రప్రదేశ్‌ను రక్షణ తయారీ రంగంలో కీలక రాష్ట్రంగా నిలబెట్టే సూచనలు ఇస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో నౌకాదళ వ్యవస్థల తయారీ కేంద్రం, టార్పెడో తయారీ సదుపాయాలు వంటి ప్రాజెక్టులు కూడా రాష్ట్రానికి కొత్త అవకాశాలు తీసుకురానున్నాయి. ూవీజూా ప్రాజెక్ట్ విజయవంతమైతే రాయలసీమ రూపురేఖలు పూర్తిగా మారిపోవచ్చు. ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా భావించిన నేల... రేపు దేశ రక్షణ రంగానికి వెన్నెముకగా నిలిచే అవకాశం ఉంది.

# ఉద్యోగుల ఆరోగ్య పథకానికి మార్గదర్శకాలేవీ?

పభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్య సదుపాయాలు అందించే నూతన ఆరోగ్య పథకం జూన్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో ఉద్యోగులు, పెన్షనర్ల సమగ్ర వివరాలు సేకరించాలని ప్రభుత్వం అన్ని శాఖల అధిపతులు, పెన్షన్ చెల్లింపు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అందులో సమగ్ర వైద్య చికిత్స నిబంధనలు, 1971లోని పేరా 7లో తెలిపిన విధంగా కుటుంబ వివరాలు, ఉద్యోగిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల వివరాలు అందజేయాలని కోరింది. అయితే, ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదు. కానీ ఈలోగా వివరాలు అడగటంతో ఉద్యోగులు, పెన్షనర్లలో అభద్రత మొదలైంది. స్పష్టమైన మార్గదర్శకాలేవీ లేకుండా ప్రవేశపెడుతున్న క్యాష్‌లెస్ హెల్త్ కార్డుల స్కీమ్ వారిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిస్థితి దయనీయంగా ఉన్నది. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవటం వల్ల ప్రైవేట్ ఆస్పత్రులు చికిత్స చేయటం లేదు. ప్రభుత్వానికి ఆసుపత్రులపై నియంత్రణ లేనప్పుడు ఈ కొత్త ట్రస్టు మెరుగైన సేవలు అందిస్తుందా? అనేది ఇప్పుడు ఉద్యోగుల్లో అభద్రతా భావం పెంచుతున్నది. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మినహాయింపు మొత్తానికి ప్రైవేటు రంగంలో ఉత్తమ ఆరోగ్య పాలసీలు ఉన్నాయి. అలాంటప్పుడు ఈ పథకంలో ఉన్న గొప్పతనం ఏమున్నది? ఆరోగ్య కార్డు ఉన్న ప్రతి ఉద్యోగి రెఫరల్ హాస్పిటల్లో చేరినప్పుడు సాధారణ రోగుల మాదిరిగా చికిత్స జరగాలి. అంతేకానీ ఈహెచ్ఎస్ రోగి అని వివక్ష ఉండకూడదు.ఉద్యోగి ప్రాణరక్షణే ధ్యేయంగా ఆసుపత్రులు అన్ని రకాల అనారోగ్యాలకు చికిత్స జరిపేలా మార్గదర్శకాలు రూపొందించాలి. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులైతే ఒకరి నుంచి మాత్రమే చందా మినహాయింపు ఉండేలా స్పష్టమైన నిబంధనలు ఉండాలి. భార్యాభర్తల్లో ఇద్దరూ పెన్షనర్లు అయితే ఒకరి పెన్షన్ నుంచి మాత్రమే మినహాయింపు ఉండి, ఇద్దరికీ వైద్య చికిత్స అందించే విధంగా 2013లో ఇచ్చిన ఉత్తర్వులో తెలిపిన వివరణ కూడా ఉండాలి. ఉద్యోగుల వాటా, ప్రభుత్వ వాటాతో కూడిన ఆరోగ్య పథకం నిధుల పారదర్శక నిర్వహణకు చర్యలు వివరంగా రూపొందించాలి.ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ ట్రస్టులో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల సంఘాల నుంచి ఇద్దరు సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరు ట్రస్టు సీఈవోగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా, ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, హోమ్,




విద్యాశాఖ, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శులు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సభ్యులుగా ఉన్నారు. వీరందరితో కూడిన ట్రస్టు సమావేశం జరిగినా విధివిధానాలు ఇంకా వెల్లడి కాకపోవటంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.ఉద్యోగి తన సొంత డబ్బును ప్రీమియంగా చెల్లిస్తున్నప్పుడు, గతంలో సౌలభ్యాల కంటే మెరుగైన సేవలు అందాలని కోరుకుంటారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద చికిత్స కోసం అధికారికంగా అంగీకరించిన ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశం జరిగినట్లు, ప్రభుత్వం నిర్ణయించిన లేదా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) ప్యాకేజీ ధరలకు చికిత్స చేయటానికి ప్రైవేటు ఆసుపత్రులు అంగీకరించిన వివరాలు వెల్లడించలేదు. అంతేకాదు, హైదరాబాద్ వంటి మహానగరంలో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల్లోని చికిత్స ఖర్చులు, జిల్లాలో ఉన్న ఆసుపత్రుల రేట్లు ఒకేవిధంగా చెల్లిస్తారా? అనేది స్పష్టత ఉండాలి. అంతేకాదు, ఈహెచ్ఎస్ ప్యాకేజీ రేట్లు ఎప్పటికప్పుడు సవరించేలా మార్గదర్శకాలు రూపొందించాలి. గతంలో ఈహెచ్ఎస్ కార్డులు పనిచేయకపోయినా ఖర్చు చేసిన డబ్బులు మెడికల్ రీయింబర్స్మెంట్ ద్వారా వెనక్కి వచ్చే మార్గం ఉండేది. కానీ కొత్త విధానంలో ఎలాంటి మార్గదర్శకాలు లేకపోతే అటు రీయింబర్స్మెంట్ ఉండదు, ఇటు క్యాష్‌లెస్ వైద్యమూ దక్కకుండా రెంటికీ చెడ్డ రేవడిలా అయ్యే అవకాశం ఉన్నది

ఆంధ్ర జననాడు
బుధవారం-27 - మే - 2026

## రాత్రి పూటనరకంగా మారిన ప్రయాణం, ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు

### ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు



ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 26 :** రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తుందని, ఎదురొచ్చే వాహనాల ావజుణ లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయని ,కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయని, ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు అయిందని ప్రజలు అంటున్నారు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేదని, అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదని, ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక, కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి, ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న శ్రీవం లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గూడు కోల్పోయిన నిరుపేద దంపతులకు సహాయం అందించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 26 :** యర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డు నందు బొడ్డు అంజిరెడ్డి, మంగమ్మ దంపతులు నివాసముంటున్న రేకుల ఇళ్ళు నిన్న వచ్చిన గాలి వాన భీభాత్సానికి కూలిపోయింది. దీంతో సమాచారం అందుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు కూలిపోయిన వారి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని తక్షణ సాయంగా సరుకులు, 10 వేల రూపాయల నగదు అందజేశారు. ప్రభుత్వం తరపున ఇళ్ళ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు గారు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి గారు, వీ=ూ మంజునాథ్ రెడ్డి గారు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గారి చిత్రపటానికి జనసైనికులు పాలాభిషేకం



పెద్దారవీడు **ఆంధ్రజననాడు,మే 26 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు నిన్నటి రోజున ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యవర్గాన్ని మొత్తం రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఈ రోజు యర్రగొండపాలెం నియోజకవర్గం లోని పెద్దారవీడు మండలంలో జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీకి మంచి రోజులు రాబోతున్నాయని,జనసేన పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు గుర్తింపు వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని,ప్రకాశం జిల్లాలో బాలినేని శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాబోయే రోజులలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల సీనియర్ నాయకులు శ్రీ కంచర్ల రామాంజనేయులు గౌడ్, నరాల నాగార్జున యాదవ్ మరియు రాగాల బాలు యాదవ్, యర్వ మల్లికార్జున రెడ్డి, కాయకాకుల ఆవుల రాజు మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త తిమ్మయ్య కన్నుమూత.

### నివాళులర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పిన టి. బలరాం గౌడ్.



వెల్దుర్తి, **ఆంధ్రజననాడు,మే 26 :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పిక్కినేనిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్త తిమ్మయ్య అనారోగ్యంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి వార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్ వెంటనే గ్రామానికి చేరుకుని తిమ్మయ్య భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా బలరాం గౌడ్ మాట్లాడుతూ.. తిమ్మయ్య పార్టీకి అంకితభావంతో పనిచేసిన నిస్వార్థ కార్యకర్త అని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి పనిచేస్తూ నాయకత్వానికి విశ్వసనీయ వ్యక్తిగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు.కుటుంబ సభ్యులు మనోధైర్యం కోల్పోవద్దని, పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిమ్మయ్యకు నివాళులర్పించారు.

## రైల్వే ట్రాక్‌పై భాస్కర్ నాయుడు మృతదేహం.

### వెల్దుర్తి సమీపంలో విషాద ఘటన.. దర్యాప్తు చేపట్టిన రైల్వే పోలీసులు.



వెల్దుర్తి,**ఆంధ్రజననాడు,మే 26 :** వెల్దుర్తి సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మంగళవారం ఉదయం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు నిర్వహించారు.పోలీసుల ప్రాథమిక వివరాల మేరకు, మృతుడు వెల్దుర్తి మండలం నాలాపురం గ్రామానికి చెందిన భాస్కర్ నాయుడుగా గుర్తించారు. ఉదయం సమయంలో రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతదేహం కనిపించడంతో అక్కడి ప్రజలు అప్రమత్తమై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భాస్కర్ నాయుడు మృతి ప్రమాదవశాత్తూ జరిగిందా లేదా ఇతర కారణాలున్నాయా అనే అంశాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు . పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం మృతికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనతో నాగలాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారగా, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

# కార్యకర్తే నా అధినేత.. ఇదే మా నారా లోకేష్ గారి సిద్ధాంతం

### దేశానికే ఆదర్శంగా నిలిచేలా మహానాడు కార్యక్రమాన్ని ఉంటుంది

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, నియోజకవర్గ పరిశీలకుడు దేవేంద్ర

### ప్రతి క్లస్టర్ నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు

### వైయస్ రాజశేఖర్ రెడ్డిని చంపింది జగనేనన్న అనుమానాలు ఉన్నాయి

### కడప అంటే ఫ్యాక్షన్, బాంబుల రాజ్యంగా మార్చింది.. వైయస్ కుటుంబమేనంటూ విమర్శలు





అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 26 :** పాదుపు చర్యల్లో భాగంగా యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచేలా మహానాడు కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు, నియోజకవర్గ పరిశీలకుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దేవేంద్రప్ప గారు అన్నారు. ఈనెల 27, 28 తేదీల్లో మహానాడు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో అబ్జర్వర్ దేవేంద్ర గారు అర్బన్ టిడిపి కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారితో పాటు అర్బన్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలహారాలు వేసి శాలువాలతో సత్కారం చేశారు. అనంతరం మహానాడు ఏర్పాట్ల గురించి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో పలు క్లస్టర్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారితో కలిసి అబ్జర్వర్ దేవేంద్ర గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ ఇంధన ధరలు, గ్యాస్ కొరత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు చర్యల్లో భాగంగా ప్రధానమంత్రి మోడీ గారు ఇచ్చిన పిలుపు మేరకు మొదటిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో మహానాడు అంటే ఒక ప్రాంతానికి ప్రతి నియోజకవర్గం నుంచి కొంతమంది వెళ్లేవారని.. అయితే ఇప్పుడు ప్రతి క్లస్టర్ నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనబోతున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీలోని ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా భావిస్తారన్నారు. అందుకే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గారు కార్యకర్తే మా అధినేత అన్న సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్నారన్నారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలన్న ఉద్దేశంతో కేవలం 100 రూపాయలతో ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. కార్యకర్తల కుటుంబాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్యా, వైద్య పరంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సాయం చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా కోటి మంది సభ్యత్వం చేసిన ఘనత నారా లోకేష్ గారికే దక్కుతుందన్నారు. మహానాడు కార్యక్రమంలో కార్యకర్త స్థాయి నుంచి క్లస్టర్ ఇన్ ఛార్జి వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో 12 క్లస్టర్ల

## మట్టి ముద్దే మృత్యువై..

## ఇటుకల బట్టీ నిర్వాహకుడి విషాదాంతం.



వెల్దుర్తి, **ఆంధ్రజననాడు,మే 26 :** వెల్దుర్తి మండల పరిధిలో మంగళవారం జరిగిన విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇటుకల బట్టీ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తి ప్రమాద వశాత్తూ మట్టి ముద్ద తలపై పడడంతో ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా జలదంకి మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన సురేష్ (52) వెల్దుర్తి మండలంలోని కొత్తూరు చెరువు ప్రాంతంలో ఇటుకల బట్టీ నిర్వహిస్తున్నాడు. ఇటుకల తయారీ కోసం చెరువు ప్రాంతం నుంచి మట్టిని టిప్పర్ వాహనంలో తరలిస్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది.మట్టితో నిండిన టిప్పర్ ఒక్కసారిగా ఒరిగిపోవడంతో, పైభాగంలో ఉన్న భారీ మట్టి ముద్ద సురేష్ తలపై బలంగా పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ సురేష్ మృతి చెందాడు.అకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. కష్టపడి జీవనం సాగిస్తున్న వ్యక్తి ఇలాంటి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేసింది.మృతుడి అన్న రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్దుర్తి ఎస్సై నరేష్ తెలిపారు.

## పల్లెల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.





గుత్తి, **ఆంధ్రజననాడు,మే 26 :** గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సోమవారం గుత్తి మండలం లచ్చనిపల్లి గ్రామంలో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ డ్రైనేజీ కాలువలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రజాదర్బార్ ద్వారా తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లచ్చనిపల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రూ.18 లక్షలతో సీసీ డ్రైనేజీ కాలువలు నిర్మించారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని కొనియాడారు. అలాగే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, యువనేత గుమ్మనూరు ఈశ్వర్కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాలం నెత్తి మీదికొచ్చినా వడ్లు కొనే దిక్కేది?



నోరు లేని జీవాలను పట్టుకుని నేలతల్లిని సాగు చేసే శక్తి ఉన్న రైతన్నకు పాలకులను మాత్రం మెప్పించే చాతుర్యం లేక అధికారుల కాళ్లావేళ్లా పడి బతిమిలాడుకోవాల్సిన దౌర్భాగ్యం దాపురించింది. ఆకాశంలోని నీటికి, నేలతల్లి గర్భంలోని పాటును కలిపి పంటకు ఊతమిచ్చిన రైతు చేతుల రేఖలు అరుగుతున్నాయి. కానీ తన తలరాత మారే అదృష్టం లేదని రైతు ధాన్యపు రాశి కుప్పల మీద, చేనుగట్టు, చెట్టుకొమ్మల చివరన, బావుల దాపు గుడిసెల్లోనా కూలుతున్నడు, వేలాడుతున్నడు. ఇది వర్తమాన తెలంగాణ వ్యవసాయ ముఖచిత్రం. రెండేండ్ల క్రితం ఎలా ఉండేది? తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కాలువలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. అరవై ఏండ్ల సీమాంధ్ర పాలనలో ఆ చెప్పుల లైన్లు, చలి, వాన తేడా లేకుండా రాత్రి, పగలు లేకుండా విత్తనాలు, ఎరువులు, కరెంటు సంగ్రామాలకు చరమగీతం పాడారు. మళ్లీ ఈ రెండున్నరేండ్ల నుంచి అవే దృశ్యాలు చూస్తున్నాం. 'ఉన్నది తినుంద్రి బిడ్డా.. మీరు ఈష్కూళ్లకెళ్లి వచ్చేటాళ్లకు ఏమన్న జేసిపెడ్తాపోండి..మా అయ్యగాదూ..'అంటూ పుట్టెడు రంధితోటి మొగొడు, పెండ్లాం గలిసి ఎరువుల దుకాణానికి ఉరికిన చేదుగుళికలు చవిచూస్తున్నాం. కిందపడి, మీదపడి ఎరువుల బత్తాలు తెచ్చి పంటను సావకుండా ఓ కొలిక్కి తెచ్చి దిగుబడి తీయటం కొంతలో కొంత ఉపశమనం. మరి ఆ పండిన పంటైనా యాళ్లకు కొంటే అంతకన్న మహాభాగ్యం మరోటి ఉండదనుకున్న అన్నదాతకు అక్కడా అదే తీరు. గింజ కూడా వదలకుండా కొంటాం..అనే ఆ భరోసా ఎప్పుడో పోయింది. కొనుగోలు కేంద్రాలకు తరలిన ధాన్యం ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, వరదకు కొట్టుకపోతూ, అమ్మటానికి వెళ్లిన ఇంటాయన రేపొత్తడో మాపొత్తడో అని చూస్తూ ఇక్కడ అర్ధాంగి, నాయిన్న వస్తే మామిడికాయలో, అరటిపండ్లో, డబల్ రొట్టో తెస్తడని ఆశగా చూసే పిల్లలు..ఎవరి ఆశల్లో వారే వేసారిపోతున్నారేగానీ ధాన్యం అమ్మకం అయ్యింది లేదు, ఆశలు తీరిందీ లేదు. కాంటా పెట్టటానికి మాయిశ్చర్ రాదు, మార్కెట్లో, కొనుగోలు కేంద్రంలోనో ఆరబెడితే వరుణుడు ఏం పుణ్యం కట్టుకుంటాడో తెలియదు. ధాన్యాన్ని కాంటా పెట్టాలంటే బస్తాలు ఉండవు. బస్తాల నిరీక్షణ తీరేలోపల తరలించే వాహనాలు రావు. సరే వచ్చినా లేబర్ కొరత. ఇంటికాడి పని ఇంటికాన్నే. మార్కెట్ల మనిషి మార్కెట్లనే. అగ్గి కురుస్తున్న ఎండలకు అమ్మకానికి వెళ్లిన రైతు శవమై వచ్చే తీరు.. ఇంతకన్నా ఈ ప్రభుత్వంలో ఒరిగిందేమిటి? కేంద్రం మీద రాష్ట్రం, రాష్ట్రంపై కేంద్రం నెపాన్ని నెట్టుకుంటూ రైతును అగాధంలోకి నెడుతున్నారు. ఈ సీజన్‌లో 90 లక్షల టన్నుల వరి ధాన్యం, 20 లక్షల టన్నుల మొక్కజొన్న కొనాలని సర్కార్ నిర్ణయించగా లారీల కొరత, అవసరాలు మెదల మీద ఉండటంతో అమ్మకం ఆలస్యమైతే మరిన్ని కష్టాలు పడాల్సి వస్తుందని అన్నదాతలు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం అమ్ముకోవటంతో 90 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం కాస్త 75 లక్షలకు కుదించింది కాంగ్రెస్ సర్కార్. పంట దిగుబడి మార్కెట్‌కు పోటెత్తటానికి ముందే ఏర్పాట్లు చేయాల్సిన పాలకులు అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోకపోవటంతో రైతన్న తీవ్రంగా నష్టపోవటమే కాదు, ప్రాణాల మీదకే తెచ్చుకుంటున్నాడు. ఆ మాటకొస్తే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావటం వరకే బాధ్యత వహించాల్సిన అన్నదాత తన దరిద్రాన్ని తానే తిట్టుకుంటూ ధాన్యం లోడెత్తి రైస్‌మిల్లో, గోదాముల్లోకో వెళ్లే వరకు భుజాలపై వేసుకుని మోయాల్సిన దుస్థితి దాపురించింది. ఇక వాహనాల లెక్కలైతే కాగితాల్లో కనిపించిన స్పష్టంగా మోకామీద లేవు. ధాన్యం రవాణాకు సుమారు 13 వేల పైచిలుకు వాహనాలను సమకూర్చుకున్నామని పౌరసరఫరాల శాఖ లెక్కలు చెప్తున్నా ఆచరణ శూన్యం. కాంట్రాక్ట్ దక్కించుకున్న పెద్దలు నిర్దేశించిన లక్ష్యంలో కేవలం 35 శాతం మేరకే వాహనాలను సమకూర్చి చేతులు దులుపుకుంటున్నారు. తరలించే వాహనాలను రైతులు స్వయంగా సమకూర్చుకుంటున్నా సమస్య కొలిక్కిరావటం లేదు. అధికారుల లెక్కల ప్రకారం.. ఇప్పటికీ సుమారు 40 లక్షల టన్నుల ధాన్యం రోడ్లపైనే ఉన్నది. ఓవైపు కొనుగోలు కేంద్రాల్లోనే ఎండకాలమంతా గడిచిపోతుంటే, రైతన్న ఇంకా పెంటలు తోలటం, సాగు భూముల్లో తుప్పలు, కంపచెట్లను తొలగించటం చేసుకోలేక కాలం నెత్తిమీదకొస్తుందని హైరానా పడుతున్నాడు. ఇంకా విత్తనాల కొనుగోలు చేయాల్సిన మోకా కూడా తరుముకొస్తున్న సందర్భంలో ధాన్యం తరలింపు ప్రక్రియే కొలిక్కిరాకపోవటం సర్కార్ ఘోర వైఫల్యం. ఇంకో 20 రోజులైనా తరలింపు కార్యక్రమం ఓ ముగింపునకు వచ్చే అవకాశాలు కనిపించకపోవటంతో తన్నుకొస్తున్న రుతుపవనాల వేగాన్ని తట్టుకుని నిలబడటం దేవుడెరుగు.. కాంగ్రెస్ సర్కార్ ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న తీరుతో మరింత బేజారవుతున్నాడు రైతన్న. పంట పండించినందుకు సంబురపడాలా..కొనేటోడు లేక ఆగమైతిమని బాధపడాల్నా తెలియక శ్రమజీవి నడిమిట్లనే నాలుక తెరుస్తున్నాడు.

## పుష్కరం దుర్భరం

సుమారు పుష్కర కాలం క్రితం కాంగ్రెస్ దుష్టపాలనతో విసిగిపోయిన ప్రజలకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ఎన్నెన్నో ఆశలు కల్పించింది. అడ్డగోలుగా హామీలు గుప్పించింది. మధ్యతరగతికి, నిరుద్యోగ యువతకు అరచేతిలో వైకుంఠం చూపింది. అప్పటికి గుజరాత్ సీఎంగా ఉన్న నరేంద్ర మోదీ ఇమేజీని సోషల్ మీడియాలో ఆకాశానికెత్తేసింది. ఈ మాయోపాయాలన్నిటితో పన్నెండేండ్ల క్రితం ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. అప్పటిదాకా ఏనాడూ ఎంపీగా కూడా గెలువని మోదీని నేరుగా ప్రధాని పదవిలో కూర్చోబెట్టింది. మొదటి విడత కంటే రెండో విడత ఎక్కువ మెజారిటీ రావడం ప్రజలు బీజేపీకి దిద్దుబాటుకు ఇచ్చిన అవకాశం. దీన్ని అర్థం చేసుకోకుండా విర్రవీగడంతో అసహనానికి గురైన ప్రజలు మూడో విడత మెజారిటీ దిగువకు తోసేశారు. అయినా మిత్ర పక్షాల సాయంతో బీజేపీ అధికారంలో కొనసాగుతున్నది. ఈ పన్నెండేండ్లలో దేశ ప్రజలు బావుకున్నది ఏమైనా ఉన్నదా? అంటే హళ్లికి హళ్లి.. సున్నకు సున్నా అనే చెప్పుకోవాలి. ఎడాపెడా గుప్పించిన హామీలు ఏమయ్యాయో ఎవరికీ తెలియదు. మరోవైపు అభివృద్ధి మాట దేవుడెరుగు.. ఉన్నది కాస్తా ఊడిపోయి సర్వమంగళం పాడినట్టుగా నానాటికీ దేశ పరిస్థితి మోదీ నేతృత్వంలో తీసికట్టుగా మారింది. సరిగా పన్నెండేండ్ల క్రితం మే నెల 26న ప్రధానిగా నరేంద్ర మోదీ 'అచ్చే దిన్' తెస్తాననే బాసతో పదవీ ప్రమాణం చేశారు. అప్పటి నుంచీ ఇప్పటి వరకు ప్రజలు ఆ అచ్చే దిన్ ఎప్పుడా అని చాతక పక్షిలా ఎదురుచూస్తూనే ఉన్నారు. అది జరగకపోగా సకల రంగాల వైఫల్యంతో సర్వభ్రష్టత్వం సంప్రాప్తం చెంది చెప్పుకొనేందుకు ఒక్కటంటే ఒక్క మంచి పని, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ప్రజల సమస్యకు మోదీ సర్కార్ ఏ పరిష్కారం చూపలేకపోయింది. కాంగ్రెస్ పాలనలో అవినీతి పెచ్చరిల్లితే బీజేపీ హయాం అసమర్థతకు గీటురాయిగా నిలిచింది. అనాలోచిత నిర్ణయాలకు మోదీ పాలన కేరాఫ్‌గా మారింది. నోట్ల రద్దు ఆర్థిక వ్యవస్థను, అతలాకుతలం చేసి తిరోగమనానికి కారణమైంది. కరోనా కల్లోల కాలంలో హఠాత్తుగా



ప్రకటించిన లాక్‌డౌన్ ప్రజల జీవితాలతో, ముఖ్యంగా వలస బతుకులతో చెలగాటమాడింది. వీటిని ప్రత్యేక ఘట్టాలుగా చూసినా, ఇతర అంశాల్లో పరిపాలన ఏమైనా మెరుగ్గా ఉన్నదా అంటే అదీ లేదు. కార్పొరేట్లు ప్రభుత్వానికి దగ్గరి చుట్టాలయ్యారు. ప్రజాసంక్షేమం కొండెక్కింది. రైతుష్టాలు రెండింతలైనాయి. అసలు వ్యవసాయాన్నే కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు తెచ్చిన నల్లచట్టాలను వదిలించుకొనేందుకు రైతులు రక్తతర్పణం చేయాల్సి వచ్చింది. సర్కార్ సాయం లేక రోజుకో రైతు ఉసురు తీసుకొనే రోజులు వచ్చాయి. మహిళల పరిస్థితి దారుణంగా తయ్యారైంది. బేటీ బచావో- బేటీ పఢావో నినాదం నీరుగారి ఆడపిల్లలకు రక్షణ కరువైంది. అత్యాచారాలు పెరిగిపోయి అభద్రత నిరంతరం వెంటాడుతున్నది. ధరల పెరుగుదల, రుణభారం, అథఃపాతాళానికి రూపాయి పతనం ప్రజల దైనందిన జీవితం మీద తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతున్నాయి. దేశపౌరుల్లో ప్రతిఒక్కరి తలపై రూ.1.48 లక్షల రుణభారం వేలాడుతున్నది. పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, పేపర్ లీకులతో యువత ఆగమైపోతున్నది. అంతరంగిక భద్రత గాల్లో కలిసి క్రమం తప్పకుండా ఉగ్రదాడులు జరుగుతూ సవాల్ చేస్తున్నాయి. మోదీ సూటూబూటూ వేసుకుని ఖరీదైన కండ్లద్దాలు పెట్టుకుని జరిపే విదేశీ యాత్రలు విహార యాత్రలుగా తయారయ్యాయి. ప్రజాధనం వేలకోట్లలో ఖర్చు చేసినా అంతర్జాతీయంగా దేశానికి ఒరిగింది ఏమీలేదు. ఇవాళ విశ్వవేదికపై భారత ప్రతిష్ట దెబ్బతిన్నది. స్వతంత్ర విదేశాంగ విధానం ఎక్కడో దారితప్పింది. ఒక అగ్రరాజ్యానికి మన పాలక పెద్దలు జీ హుజూర్ అంటున్నారు. మరోవైపు దౌత్య వైఫల్యంతో మిత్రులందరూ చేజారిపోయి చుట్టుముట్టూ శత్రువులు పెరిగిపోయారు. 50కి పైగా ప్రగతి సూచీల్లో దేశం అథమస్థానానికి పడిపోవటంతో విశ్వగురు ప్రచారం వట్టి డొల్లగా తేలిపోయింది. ఇదివరకటి యూపీఏ ప్రధానిని మౌనమునిగా బీజేపీ ఎద్దేవా చేసింది. ఇప్పుడు అంతర్జాతీయ పత్రికా సమావేశాల నుంచి మోదీ పలాయనంతో పరువు పోతున్నది. దాని మీద బీజేపీ నోరువిప్పదు. పోయిన ఎన్నికల్లో బీజేపీని మెజారిటీ మార్కు దిగువకు దించిన ఓటర్లు, ఈసారి పూర్తిగా ఇంటికి పంపే అవకాశాలే మెండుగా కనిపిస్తుండటంలో ఆశ్చర్యం ఏమున్నది?

# బంగారం, వెండిపై 15% సుంకం..
# దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని భారీగా పెంచిన కేంద్రం

**దేశీయ రిటైల్ మార్కెట్‌లో భగ్గుమన్న ధరలు**

**వ్యాపారుల్లో ఆందోళన.. పెరుగనున్న స్మగ్లింగ్ ముప్పు**


బంగారం, వెండి దిగుమతులపై బుధవారం కేంద్ర ప్రభుత్వం భారీగా సుంకం, సెస్సులను పెంచింది. ఏకంగా 6 శాతం నుంచి 15 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని కూడా ప్రకటించింది. పొదుపు మంత్రంలో భాగంగా కనీసం ఏడాదిపాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలంటూ దేశ ప్రజలకు హైదరాబాద్‌లో జరిగిన సభ నుంచి పిలుపునిచ్చిన ప్రధాని మోదీ.. ఢిల్లీకి వెళ్లగానే అందుకు ప్రభుత్వం తరఫున ఏం చేయాలో అది చేసేశారు. ఇప్పటిదాకా విదేశాల నుంచి దేశంలోకి దిగుమతైన బంగారం, వెండిపై 6 శాతం (కనీస కస్టమ్స్ సుంకం 5 శాతం, వ్యవసాయ మౌలికాభివృద్ధి సెస్సు 1 శాతం) సుంకం పడింది. ఇకపై 15 శాతం (కనీస కస్టమ్స్ సుంకం 10 శాతం, వ్యవసాయ మౌలికాభివృద్ధి సెస్సు 5 శాతం) పడుతుంది. దీనికి అదనంగా దిగుమతిదారులు 3 శాతం ఐజీఎస్టీని చెల్లించాల్సి ఉంటుంది. ఇలా మొత్తంగా సుంకం, సెస్సు, పన్నుల భారం 18.45 శాతానికి చేరిందిప్పుడు. మునుపు ఇది 9.18 శాతంగానే ఉండటం గమనార్హం. ఇదిలావుంటే ప్లాటినంపైనా దిగుమతి సుంకం పెరిగింది. 6.4 శాతం నుంచి 15.4 శాతానికి చేరింది.

**ఇదీ సంగతి..**

దేశీయ దిగుమతుల్లో ముడి చమురు తర్వాత ఎక్కువగా ఉంటున్నవి బంగారం దిగుమతులే. అయితే అమెరికా-ఇరాన్ యుద్ధంతో తగ్గిన క్రూడాయిల్ సరఫరా, అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ధరలు భారత్‌కు ఇబ్బందికరంగా మారుతున్నాయి. యుద్ధానికి ముందు బ్యారెల్ ముడి చమురు ధర 73 డాలర్లుగా ఉన్నది. ఇప్పుడది 110 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. ఏప్రిల్ 30న 4 ఏండ్ల గరిష్ఠాన్ని తాకుతూ 126 డాలర్లు పలికింది. దేశీయ ఇంధన అవసరాల్లో 87 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి మరి. ఇందులో 46 శాతం యుద్ధం కారణంగా మూతబడిన హోర్ముజ్ జలసంధి ద్వారానే చేరుతున్నాయి. అలాగే 60 శాతం ఎల్‌పీజీ అవసరాలు దిగుమతులే తీర్చుతున్నాయి. వీటిలో 90 శాతానికిపైగా గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నాయి. కాగా, ఖరీదెక్కిన క్రూడ్‌తో ఎరువుల కొనుగోళ్లు సైతం భారంగా మారాయి. ఈ తరుణంలో దేశంలోని ఫారెక్స్ రిజర్వులు వేగంగా కరిగిపోతున్నాయి. పెరుగుతున్న ధరలతో ఎక్కువగా చెల్లింపులు చేయాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలోనే బంగారం దిగుమతుల్ని తగ్గించుకుంటే అలా మిగిలిన ఫారెక్స్ రిజర్వులను ఇతర చమురు, చమురేతర దిగుమతులకు వినియోగించుకోవచ్చన్నదే కేంద్ర ప్రభుత్వం భావన. అందుకే ఈ సుంకాల పెంపు అని ప్రభుత్వ పెద్దల మాట. అంతేగాక డాలర్‌తో పోల్చితే ఆల్‌టైమ్ గరిష్ఠాలకు దిగజారుతున్న రూపాయి మారకం విలువకు కూడా దన్ను లభిస్తుందని అంటున్నారు. దిగుమతిదారుల నుంచి డాలర్లకు తగ్గే డిమాండ్ రూపీకి లాభిస్తుందన్నది వారి వాదన.

**దుబాయ్ నుంచి వెల్లువలా..**

దేశంలోకి దిగుమతయ్యే బంగారం, వెండిపై సుంకాలు భారీగా పెరిగిన నేపథ్యంలో దుబాయ్ నుంచి పెద్ద ఎత్తున గోల్డ్, సిల్వర్ రావచ్చని జీటీఆర్ఐ అంచనా వేస్తున్నది. ఆ దేశంతో భారత్‌కున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమే ఇందుకు కారణం అంటున్నది. ఇతర దేశాలతో పోల్చితే దుబాయ్ నుంచి వచ్చే పసిడి, వెండి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం 1 శాతం సుంకాన్ని తక్కువగా వసూలు చేస్తున్నది.






Changes in import duty on gold over the years

| TIME OF REVISION | RATE OF DUTY |
|---|---|
| January 2012 | 2% |
| March 2012 | 4% |
| January 2013 | 6% |
| June 2013 | 8% |
| August 2013 | 10% |
| July 2019 | 12.88% |
| February 2021 | 10.75% |
| July 2022 | 15% |
| July 2024 | 6% |
| May 2026 | 15% |

దీంతో ఇప్పుడు 14 శాతమే వర్తించనున్నది. ఈ క్రమంలో అక్కడి నుంచి నగల వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేయవచ్చని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాత్సవ అంచనా వేస్తున్నారు. ఇక వెండిపై 7-8 శాతం సుంకాలే పడవచ్చన్నారు. ఇదిలావుంటే కరెంట్ ఖాతా లోటు (క్యాడ్)ను అదుపు చేయడానికి బంగారం, వెండి దిగుమతులపై సుంకాలనే పెంచనక్కర్లేదని రిటైల్ జ్యుయెల్లర్స్ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ నిర్ణయంతో దేశీయ మార్కెట్.. ముఖ్యంగా చిన్న, మధ్యతరహా సంస్థలు, పరిశ్రమలు కుదేలవుతాయన్న ఆందోళనను వెలిబుచ్చుతున్నారు. దిగుమతి కోటాలను లేదా బంగారం, వెండిపై లైసెన్సింగ్ పరిమితులతో కూడా క్యాడ్‌ను అదుపు చేయవచ్చని చెప్తున్నారు. మరోవైపు స్మగ్లింగ్ పెరిగే వీలుండటంతో ఆ దిశగా రెవెన్యూ ఇంటెలిజెన్స్, కస్టమ్స్ అధికారులు నిఘా పెంచుతున్నారు. నౌకాశ్రయాలు, విమానాశ్రయాల్లో మరింత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్తున్నారు.

**ఇండ్లలోని బంగారం బయటకు రావాలి**

దేశంలోని ప్రజల వద్ద పెద్ద ఎత్తున బంగారం ఉండటంతో దాన్ని బయటకు తెస్తే దిగుమతులపై భారాన్ని తగ్గించవచ్చని నగల వ్యాపారులు అంటున్నారు. నిజానికి 2015లో ఈ ఉద్దేశంతోనే మోదీ సర్కార్ పసిడి నగదీకరణ పథకాన్ని తెచ్చింది. అయితే దీనికి తగినంత స్పందన లేకపోవడంతో 2025లో ఆపేసింది. అయినప్పటికీ స్వల్ప కాలపరిమితితో బ్యాంకుల ఇష్టప్రకారం కొనసాగించుకొనే వెసులుబాటును కల్పించింది. ఇక ఈ పథకంలో దాదాపు 39,044 కిలోల బంగారాన్ని ప్రజలు, సంస్థలు, మదుపర్లు ఇతరత్రా మార్గాల ద్వారా సమీకరించినట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. డిజిటల్ గోల్డ్‌ను ప్రోత్సహించేలా గతంలోనే సావరిన్ గోల్డ్ బాండ్ పథకాన్ని కూడా కేంద్రం అమలు చేసిన సంగతి విదితమే. అయితే అధిక ధరల నేపథ్యంలో భారంగా మారడంతో ప్రభుత్వం నిరుడు దీన్ని ఆపేసింది.

**రూ.8,550 పెరిగిన తులం బంగారం**

దిగుమతి సుంకాల పెంపు సెగ.. దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలను గట్టిగానే తాకింది. బుధవారం ఒక్కరోజే ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి రేటు రూ.8,550 ఎగబాకి రూ.1,65,350 (అన్ని పన్నులు సహా)కి చేరింది. కిలో వెండి విలువ రూ.20,500 పుంజుకొని రూ.2,97, 500 (అన్ని పన్నులు సహా)గా నమోదైందని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు స్వల్పంగా తగ్గి 4,700.86 డాలర్లుగా ఉన్నది. వెండి ధర మాత్రం కొద్దిగా పెరిగి 87.45 డాలర్లుగా ట్రేడైంది. కాగా, హైదరాబాద్ విషయానికొస్తే.. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి విలువ ఈ ఒక్కరోజే రూ.7,350 ఎగసి రూ.1,48,500గా ఉన్నది.

ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత భారత్‌లోకే అధికంగా పసిడి దిగుమతులు.

2025-26లో 721.03 టన్నుల దిగుమతి. 2024-25లో 757.09 టన్నులు.

2025-26లో దిగుమతుల విలువ ఆల్‌టైమ్ హైని తాకుతూ 71.98 బిలియన్ డాలర్లు (రూ.6.89 లక్షల కోట్లు).

దేశంలోని నగల పరిశ్రమ ద్వారానే అత్యధికంగా బంగారం దిగుమతులు.

ఆర్బీఐ వద్ద 880.52 మెట్రిక్ టన్నుల పసిడి నిల్వలు.

దేశ ప్రజల దగ్గర దాదాపు 30వేల టన్నుల బంగారం. దీని విలువ సుమారు 5 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ.480 లక్షల కోట్లు)పైనే.

గత ఆర్థిక సంవత్సరం దేశంలోకి 102.5 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, వెండి దిగుమతులు. 2024-25తో పోల్చితే 26.7 శాతం ఎక్కువ.

దేశీయ దిగుమతుల్లో 2024-25తో చూస్తే 2025-26లో బంగారం, వెండి దిగుమతుల వాటా 11.8 శాతం నుంచి 14 శాతానికి పెరుగుదల.

అంతర్జాతీయంగా 2024-25లో కిలో బంగారం రేటు 76,617.48 డాలర్లుగా ఉన్నది. 2025-26లో అది 99,825. 38 డాలర్లకు ఎగిసింది.

దేశీయ మార్కెట్‌లో 2024 డిసెంబర్ 31న 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం రేటు రూ.78,950గా ఉన్నది. 2025 డిసెంబర్ 31న రూ.1,37,700.

ఈ ఏడాది జనవరి 29న తులం పుత్తడి తొలిసారి రూ.1,83,000గా నమోదైంది. కిలో వెండి విలువ రూ.4,04,500.

ఈ దిగుమతి సుంకాల పెంపుతో దేశీయ మార్కెట్‌లో తులం బంగారం ధర దాదాపు రూ.27,000 పెరుగుతుంది. దీంతో స్మగ్లింగ్ కార్యకలాపాలు పెరిగే ప్రమాదం ఉన్నది.

-రాజేశ్ రోక్డే, అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్

సుంకాల పెంపుతో బంగారం, వెండి దిగుమతులు 10-15 శాతం తగ్గవచ్చు. అయితే పెరిగే ధరలతో చేసే చెల్లింపుల్లో మాత్రం ఆ మేరకు తగ్గుదల ఉండకపోవచ్చు.

-సువంకర్ సేన్, సెన్కో గోల్డ్ అండ్ డైమండ్స్ ఎండీ, సీఈవో

అధిక దిగుమతి సుంకాలతో స్మగ్లింగ్ పెరిగే ప్రమాదం ఉన్నది. పైగా రిటైల్ మార్కెట్‌లో ధరలు పెరుగుతాయి. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి నష్టమే తప్ప లాభం పెద్దగా ఉండబోదు.

## ఉర్దూ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఘన సన్మానం






గోరంట్ల, : గోరంట్ల పట్టణంలోని ఉర్దూ హై స్కూల్ పదో తరగతి విద్యార్థులు ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా మంచి మార్కులు సాధించడంతో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఆయిషా, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మరియు టీడీపీ సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యుడు షేక్ అజ్మతుల్లా ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు, షీల్డ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.ఎస్. పద్మావతి మాట్లాడుతూ, ఉర్దూ హైస్కూల్ విద్యార్థుల అభివృద్ధి కోసం మరియు పాఠశాల పురోగతికి ఆయిషా, అజ్మతుల్లా చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇప్పటికే ప్లాస్టిక్ రహిత పాఠశాల లక్ష్యంతో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేయడమే కాకుండా, పాఠశాలకు అవసరమైన పలు మౌలిక వసతుల కల్పనలోనూ వారు సహకరిస్తున్నారని తెలిపారు. తమ సొంత నిధులతో విద్యార్థుల్లో విద్యాపై ఆసక్తి పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఉన్నత శిఖరాలకు చేరేలా ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయిషా, అజ్మతుల్లా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో కూడా మంచి మార్కులు సాధించే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో మొదటి టాపర్ అల్ఫియా 521 మార్కులు, రెండవ టాపర్ సోగర 501 మార్కులు, మూడవ టాపర్ షాపియా 495 మార్కులు సాధించారు. వారికి నగదు బహుమతులు, షీల్డ్‌లు అందజేసి ప్రత్యేకంగా సన్మానించారు. మిగిలిన విద్యార్థులకు పూల మాలలు, శాలువాలతో ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ నబీరసూల్, ఉపాధ్యాయులు ఫైరోజ్ అహ్మద్, యాకూబ్, ఆరిఫ్ అలీ, షౌకత్, బాబాజాన్, అలీఖాన్ పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం




గోరంట్ల : గోరంట్లలోని సచివాలయం-5 పరిధిలో నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమంలో బాలికలకు శారీరక వ్యాయామం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాయామం, క్రీడలు, యోగా, ధ్యానం వల్ల కలిగే శారీరక మరియు మానసిక ప్రయోజనాలను వివరించారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ఉల్లాసం కూడా పెరుగుతుందని తెలిపారు. బాలికలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకులు నాగలక్ష్మమ్మ, జబీనా, రామాంజనమ్మ పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై సిసిఎల్ఏ ఉన్నత స్థాయి సమీక్ష



పుట్టపర్తి : రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సిసిఎల్ఏ) జయలక్ష్మి, జాయింట్ సెక్రటరీ టి.ఎస్. చేతన్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ లతో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సెక్షన్ 22 ఏ - ఫైళ్లునిషేధిత భూముల జాబితాలోని అసైన్డ్ భూములకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే - రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్ సర్వేయర్ లాగిన్ లో డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి, తహశీల్దార్, జాయింట్ కలెక్టర్ లాగిన్స్ లో త్వరితగతిన అప్రూవల్స్ పూర్తి చేయాలన్నారు. మార్చి 2027 లోపు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జూన్ నెలలో 12 గ్రామాల్లో డ్రాఫ్ట్ పాస్ పుస్తకాలను ఈ-కేవైసీ ద్వారా పంపిణీ చేసి, ఏవైనా తప్పులుంటే గ్రామసభల ద్వారా అక్కడికక్కడే సవరించి, జూలై నెలలో అసలు పాస్ పుస్తకాలను అందజేస్తామని చెప్పారు. రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్- గ్రామ రికార్డుల డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు ప్రభుత్వం మరో రెండు వారాల గడువు పెంచిందని, ఈ లోపు ప్రక్రియను ముగించాలని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ - రీసర్వే, ఎఫ్-లైన్ భూమి కొలతలు పిటిషన్లపై ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి ఐదు ప్రశ్నలతో ఐవిఆర్ఎస్ ద్వారా తీసుకుంటున్న ఫీడ్‌బ్యాక్‌లో సత్యసాయి జిల్లా ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కొండయ్య, ఎడి సర్వే విజయ శాంతి, ఆర్డిఒలు, జిల్లా రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో జనసేన పార్టీ లోకి
## 70 కుటుంబాల చేరికలు




పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రం సాయి ఆరామంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం, జనసేన పార్టీ నాయకులు తొట్ల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సుమారు 70 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కుటుంబాలకు జనసేనపార్టీ కండువాలు కప్పి తొట్ల గంగాధర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తొట్ల గంగాధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాలన, తన శాఖలు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా ఈ రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న కృషికి ఆకర్షితులై పలువురు ఈరోజు జనసేనలో చేరారు. ఇంతే కాకుండా భవిష్యత్తులో మరిన్ని భారీ చేరికలుంటాయని తెలియ జేశారు, ఇతర పార్టీల నియోజక వర్గ స్థాయి నాయకులు సైతం పార్టీలో చేరడానికి సంప్రదింపులు జరుపుతున్నారని తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని, రాష్ట్రంలో మార్పు తీసుకురావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానికి ఎన్నికలని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుండి పార్టీనీ బలపేతం చేయడానికి అడుగుగులు వేద్దామని పిలిపించారు. పలుపార్టీలకు చెందిన కృష్ణ నాయక్, రామంజి, శివప్ప, జయమ్మ, గంగరత్నమ్మ, అభిలాష్, జయచంద్ర, ధనుష, భరత్, కళావతి తో పాటు పలు కుటుంబాలు తొట్ల గంగాధర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరాయి. వారికి తొట్ల గంగాధర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ బలోపేతం కోసం గ్రామ గ్రామాన తిరిగి ఉద్యమి సభ్యతలు చేసిన జనసైనికులను ప్రత్యేకంగా ఉద్యమిలో చురుకుగా పని చేసిన కార్యకర్తలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ, ఒడిసి మండల అధ్యక్షులు ఈశ్వర్ మేకల, ఐటీ వింగ్ నియోజవర్గ కోఆర్డినేటర్ విష్ణు, కేశపురం సింగిల్ విండో ప్రెసిడెంట్ బాబయ్య, వీర మహిళ శోభాతో పాటు పలు మండలాల జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 20 నిమిషాల్లో ఛార్జ్ 683 కి.మీ రేంజ్..
# మహీంద్రా ఎలక్ట్రిక్ SUVపై రూ.2 లక్షల డిస్కౌంట్..!




ఈ కారులో సెక్యూరిటీ పరంగా ఈ కారులో అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయి. ఇందులో లెవెల్-2 (అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్, ఆటో లేన్ చేంజ్) సదుపాయం ఉంది. అలాగే 360ళీ కెమెరా, ఆటో పార్క్ అసిస్ట్, వైర్‌లెస్ ఛార్జింగ్,అప్‌డేట్స్,కనెక్టెడ్ కార్ టెక్నాలజీ ఉన్నాయి. ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి రేంజ్, ఎవ్రీడే, రేస్ అనే డ్రైవ్ మోడ్స్‌తో పాటు బూస్ట్ బటన్ కూడా ఇచ్చారు. ఇక సేఫ్టీ కోసం 7 ఎయిర్‌బ్యాగ్‌లు,భారతీయ ఆటోమొబైల్ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు క్రేజ్ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మహీంద్రా సంస్థ తన సరికొత్త ఎలక్ట్రిక్ కార్లను ఎక్కువ మంది వినియోగదారులకు చేరువ చేయడానికి మే 2026లో అదిరిపోయే డిస్కౌంట్ ఆఫర్లను ప్రకటించింది. ఈ భారీ ఆఫర్ లభిస్తున్న కార్ల జాబితాలో మహీంద్రాకు చెందిన మోస్ట్ స్టైలిష్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ 'మహీంద్రా బిఈ 6'ముందు వరుసలో ఉంది. కంపెనీ తన వీ2025 మోడల్స్ పై క్యాష్ డిస్కౌంట్ రూపంలో ఏకంగా రూ. 2 లక్షల వరకు బంపర్ డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది. అయితే ఈ ఆఫర్ పరిమిత స్టాక్‌కు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ ఆఫర్ 31 మే 2026 వరకు మాత్రమే వాలిడ్ అవుతుందని కంపెనీ స్పష్టం చేసింది. మరికొన్ని డీలర్‌షిప్‌ల వద్ద ఎక్స్ఛేంజ్ బోనస్ లేదా యాక్సెసరీస్ రూపంలో అదనపు బెనిఫిట్స్ కూడా పొందే అవకాశం ఉంది. కొత్తగా వచ్చే వీ2026 మోడల్స్‌పై డిస్కౌంట్లు చాలా తక్కువగా లేదా అసలు ఉండకపోవచ్చు. అందుకే కారు కొనే ముందు మీ దగ్గరలోని డీలర్‌ను సంప్రదించడం మంచిది. మిడ్-సైజ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ సెగ్మెంట్లో స్టైలిష్ డిజైన్, పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్, లాంగ్ రేంజ్‌తో వచ్చే బీఈ 6 కారుకు ఈ ఆఫర్ మరింత 'వాల్యూ ఫర్ మనీ'గా మారుస్తుందనడంలో సందేహం లేదు. ఈ కారు ధర, రేంజ్, ఫీచర్ల వివరాలపై ఓ లుక్కేద్దాం..

**ధరల వివరాలు:**

మహీంద్రా బీఈ 6 ఎక్స్-షోరూమ్ ధర రూ. 18.90 లక్షల నుండి ప్రారంభమై, టాప్ వేరియంట్ కోసం రూ. 28.49 లక్షల వరకు ఉంటుంది. ఆన్-రోడ్ ధర (ఢిల్లీ) సుమారు రూ. 20-30 లక్షల మధ్య ఉండవచ్చు. బ్యాటరీ, ఛార్జర్ ఆప్షన్లను బట్టి ధరలలో మార్పులు ఉంటాయి. ప్రస్తుతం వీ2025 స్టాక్‌పై లభిస్తున్న రూ. 2 లక్షల డిస్కౌంట్ వల్ల ఈ కారు మరింత తక్కువ ధరకే లభించనుంది.

**ఫ్యూచరిస్టిక్ డిజైన్**

మహీంద్రా బీఈ 6 డిజైన్ చాలా బోల్డ్, ఫ్యూచరిస్టిక్‌గా ఉంటుంది. రోడ్డుపై వెళ్తుంటే అందరి దృష్టిని ఆకర్షించేలా దీనిని రూపొందించారు. ఇందులో జ-షేప్డ్ ఎల్ఈడీ డిఆర్ఎల్స్ ఉన్నాయి. కూపే-స్టైల్ స్లోపింగ్ రూఫ్‌లైన్, హిడెన్ డోర్ హ్యాండిల్స్, డ్యూయల్ స్పాయిలర్స్ ఉన్నాయి. అలాగే ఏరో-ఫ్రెండ్లీ 19-ఇంచ్ అలాయ్ వీల్స్, ఫుల్-లెంత్ ఎల్ఈడీ టెయిల్‌లైట్ బార్ దీనికి స్పోర్టీ లుక్ ఇస్తాయి. ఇది మహీంద్రా ప్రత్యేకమైన ప్లాట్‌ఫారమ్‌పై రూపొందించారు. దీని పొడవు 4371 ఎమ్ఎ, వీల్‌బేస్ 2775 ఎమ్ఎ, గ్రౌండ్ క్లియరెన్స్ 207 ఎమ్ఎ గా ఉంటుంది.

**కేబిన్, కంఫర్ట్**

ఈ కారు కేబిన్ చాలా ప్రీమియం, టెక్నాలజీతో నిండి ఉంటుంది. డ్యూయల్ 12.3-ఇంచ్ డిజిటల్ స్క్రీన్స్, ఇల్యూమినేటెడ్ టూ-స్పోక్ స్టీరింగ్ వీల్ (బీఈ లోగోతో) ఆకట్టుకుంటాయి. పనోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, యాంబియంట్ లైటింగ్, హర్మాన్ కార్డన్ 16-స్పీకర్ సౌండ్ సిస్టమ్ ఉన్నాయి. డోర్ హ్యాండిల్స్ స్ట్రాప్-స్టైల్‌లో ఉండి, కేబిన్ చాలా విశాలంగా అనిపిస్తుంది. అయితే వెనుక సీట్లో హెడ్‌రూమ్ పొడవుగా ఉండే ప్రయాణికులకు కొంచెం టైట్‌గా అనిపించవచ్చు. దీని బూట్ స్పేస్ 455 లీటర్లు.

**ఫీచర్స్, సేఫ్టీ:**

సెక్యూరిటీ పరంగా ఈ కారులో అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయి. ఇందులో లెవెల్-2 (అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్, ఆటో లేన్ చేంజ్) సదుపాయం ఉంది. అలాగే 360ళీ కెమెరా, ఆటో పార్క్ అసిస్ట్, వైర్‌లెస్ ఛార్జింగ్, ూూూ అప్‌డేట్స్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ ఉన్నాయి. ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి రేంజ్, ఎవ్రీడే, రేస్ అనే డ్రైవ్ మోడ్స్‌తో పాటు బూస్ట్ బటన్ కూడా ఇచ్చారు. ఇక సేఫ్టీ కోసం 7 ఎయిర్‌బ్యాగ్‌లు, చైల్డ్ సీట్ యాంకర్లు ఉన్నాయి. బ్యాటరీ, మోటార్, రేంజ్ విషయానికొస్తే.. ఈ ఎస్‌యూవీ రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్లతో అందుబాటులో ఉంది.


59 నెఔష్ట బ్యాటరీ: ఇది 231 ష్ట్రజూ పవర్ ఇస్తుంది. రేంజ్ 557 కిలోమీటర్లు.

**79 నెఔష్ట్ర బ్యాటరీ: ఇది 282 ష్ట్రజూ పవర్ ఇస్తుంది. రేంజ్ ఏకంగా 683 కిలోమీటర్లు.**

వినియోగదారులు దీనిని రియర్-వీల్ డ్రైవ్ , ఆల్-వీల్ డ్రైవ్ ఆప్షన్లలో కొనుగోలు చేయవచ్చు. మహీంద్రా బీఈ 6 కేవలం 6.7 సెకన్లలోనే 0-100 నెఎ/ష్ట వేగాన్ని అందుకుంటుంది. అంతేకాదు, 175 నెఔ ఱజ ఫాస్ట్ ఛార్జర్ సహాయంతో ఈ కారును కేవలం 20 నిమిషాల్లోనే 20% నుండి 80% వరకు ఛార్జ్ చేసుకోవచ్చు. లగ్జరీ లుక్స్, అదిరిపోయే రేంజ్, సూపర్‌ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉన్న ఎలక్ట్రిక్ కారును రూ. 2 లక్షల భారీ తగ్గింపుతో సొంతం చేసుకోవడానికి ఇదొక సువర్ణావకాశం. ఎలక్ట్రిక్ కారు కొనాలనుకునే వారికి ఈ మే నెల ఆఫర్ పర్‌ఫెక్ట్ ఛాయిస్ అనే చెప్పాలి.

# రక్తదానంలాగా "మూలకణాలు" డొనేట్ చేయొచ్చు! - మరి, ఎలా దానం చేయాలో తెలుసా?

మూలకణాలు అంటే ఏమిటి? - వీటిని దానం చేయడం వల్ల ఎటువంటి పరిస్థితులు ఏర్పడతాయి!



రక్తదానం, కిడ్నీ దానం, కాలేయ దానం గురించి అందరికి తెలిసిందే. మరి, మూలకణ దానం గురించి ఎంత మందికి తెలుసు?. తలసేమియా, బ్లడ్ క్యాన్సర్ వంటి జబ్బులతో జీవన్మరణాల మధ్య కొట్టు మిట్టాడుతున్న ఎంతోమందికి ఇది పునర్జన్మ ప్రసాదిస్తోంది. నిజానికి ఇది ఎప్పటి నుంచో ఉంది. కానీ, ప్రజల్లో సరైన అవగాహన లేకపోవటం, అపోహలు అడ్డంకులుగా నిలవడంతో చాలా మందికి దీని గురించి తెలియడం లేదు. ఈ క్రమంలోనే అసలు మూలకణాలు అంటే ఏంటి? ఎలా పనిచేస్తాయి? వీటిని ఎవరు దానం చేయవచ్చు? వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. మూలకణాలు అంటే?: ఇవి ప్రత్యేకమైన, శక్తిమంతమైన కణాలని ఎవఎశ్రీఅఅవజూశ్రీబం పేర్కొంది. ఒకటి రెండుగా విభజన చెందటం, ఎలాంటి కణజాలంగానైనా మారటం వీటి ప్రత్యేకత అంటున్నారు నిపుణులు. ఒక మూలకణం (సావఎ జవశ్రీశ్రీ) రెండుగా విభజన చెందినప్పుడు వీటిల్లో ఒకటి అవయవ కణంగా మారితే.. మరొకటి మూలకణంగా మిగులుతుందని చెబుతున్నారు. అవసరమైతే తిరిగి విభజన చెందుతుందని తెలియజేస్తున్నారు. ఇలా కణజాలాలు ఆరోగ్యంగా ఉండటానికి, మరమ్మత్తు కావటానికివి తోడ్పడతాయని వివరిస్తున్నారు. అలాగే, దెబ్బతిన్న కణాలు, అస్తవ్యస్తమైన కణాలు తిరిగి కోలుకోవడానికి దోహదం చేస్తాయని పేర్కొంటున్నారు.

## ఎలా పనిచేస్తాయి?:

దెబ్బతిన్న లేదా మృతకణాలు వాటికి సంబంధించిన కణ ఆకృతులను విడుదల చేస్తాయంటున్నారు నిపుణులు. ఇవే 'ప్రమాద' సంకేతాలుగా మూలకణాలకు దారిచూపుతాయని చెబుతున్నారు. వీటికి స్టెమ్ సెల్స్ మీదుండే గ్రాహకాలు అంటుకొని ప్రాథమిక వాపు ప్రతిస్పందనను ప్రేరేపిస్తాయని పేర్కొంటున్నారు. అప్పుడు మూలకణాలు ఉత్తేజితమై గ్రోత్ ఫ్యాక్టర్స్, సైటోకైన్ల వంటి వాటిని విడుదల చేసి పనిలోకి దిగుతాయని వివరిస్తున్నారు. వేగంగా విభజన చెందుతూ, ఆయా కణజాలాలకు చెందిన కొత్త కణాలుగా మారతాయని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో దెబ్బతిన్న కణాల స్థానంలో కుదురుకొని, మరమ్మతు ప్రక్రియను చేపడతాయట. అందుకే, తీవ్ర అప్లాస్టిక్ ఎనీమియా, తలసేమియా, బ్లడ్ క్యాన్సర్ వంటి రక్త సమస్యల చికిత్సల్లో ఈ కణాలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయని అంటున్నారు. రక్తక్యాన్సర్, రక్తహీనత, విరిగిన ఎముకలకు మూలకణ ద్వారా చికిత్స చేయవచ్చని ఏశ్రీవజవశ్రీఖఅఎశ్రీఅఅఏ పేర్కొంది.

## దాతల కొరతే అడ్డంకి :

మూలకణ మార్పిడిలో రోగి జన్యు మ్యాపింగ్ దాతలతో సరిపోవటం చాలా కీలకమంటున్నారు నిపుణులు. అప్పుడే చికిత్స విజయవంతంగా పనిచేస్తుందని చెబుతున్నారు. అయితే, రోగి కుటుంబ సభ్యుల్లో సరిపోయిన దాతలు దొరకటం కష్టంగా ఉందని తెలియజేస్తున్నారు. కేవలం 25 శాతం మందికి మాత్రమే జన్యు మ్యాపింగ్ సరిపోతుందట. మన దేశంలో సుమారు లక్షకు పైగా తలసేమియా బాధితులు ఉన్నారు. ఏటా కొత్తగా సుమారు 10 వేల కొత్త కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 27 సెకండ్లకు ఒకరు రక్త క్యాన్సర్ బారిన పడుతున్నారు. వీరిలో 17 శాతం మందికే సరిపోయిన దాతలు దొరుకుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే దాతల మూలకణాలు అవసరమవుతున్నాయి. ఇలాంటప్పుడు ఎముకమజ్జ, మూలకణ దాతల రిజిస్ట్రీలు ఆదుకుంటున్నారు. మన దగ్గర ధాత్రి, ఐఖమీ వంటి రిజిస్ట్రీలు చురుకుగా ఉన్నాయి. ఇవి స్థానిక ఆసుపత్రులు, వైద్య సంస్థల సహకారంతో స్వచ్ఛందంగా పని చేస్తున్నాయి. ఇవి దాతలకు, రోగులకు సంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నాయి –డా. సాయిరాం అల్లూరి, మూలకణ పరిశోధకులు

## అపోహలు వద్దు :

మూలకణాలను దానం చేయటం సురక్షితం. దీనివల్ల శరీరం మీద ఎలాంటి దుష్ప్రభావమూ పడదట. కానీ, కొన్ని అపోహలు వెనకాడేలా చేస్తున్నాయంటున్నారు నిపుణులు. రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న వారిలోనూ మరింత సమాచారం ఇవ్వటానికి నిరాకరిస్తున్నారని చెబుతున్నారు. దాతలుగా నమోదు చేసుకున్న వారిలో యువతే ఎక్కువగా ఉంటున్నారట. అయితే వీళ్లు మూలకణాలు దానం చేస్తామని కుటుంబ సభ్యులకు చెప్పినప్పుడు వాళ్లు అభ్యంతరం చెబుతున్నారట. ఎందుకంటే, మూలకణాల మీద, వీటి దానం మీద అవగాహన లేకపోవటమే ప్రధాన కారణమని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, ప్రమాణాలు పెరుగుతున్న కొద్దీ ఫలితాలు మెరుగవుతాయని ఆశిస్తున్నారు.

## ఆరోగ్యవంతులెవరైనా :

మంచి ఆరోగ్యంతో ఉన్న 18–50 ఏళ్ల వయసు వారు ఎవరైనా మూలకణాలను దానం చేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. వీటిని దానం చేయాలనే ఆసక్తి గలవారు రిజిస్ట్రీల వెబ్ సైట్ లోకి వెళ్లి కొన్ని తేలికైన ప్రశ్నలకు సమాధానాలిస్తే స్వాబ్ (దూదిపుల్ల పరీక్ష) కిట్ ను పంపిస్తారట. దీన్ని నోట్లో బుగ్గల మీద రుద్ది, ప్యాక్ చేసి తిరిగి వెనక్కి పంపించాలంటున్నారు. ఇందులో ఎలాంటి నొప్పి, రక్తస్రావమేమీ కాదట. ఈ క్రమంలో దూదిపుల్లకు అంటిన జిగురు పొర కణాలను విశ్లేషించి, హెచ్ఎల్ఏ టైపింగ్ ను నిర్ణయిస్తారని వివరిస్తున్నారు. అనంతరం నమోదు చేసుకున్న వ్యక్తికి సర్టిఫికెట్ అందజేస్తారని తెలియజేస్తున్నారు. దీనిలోని బార్ కోడ్ లో దాతకు సంబంధించిన వివరాలన్నీ ఉంటాయని పేర్కొంటున్నారు. టైపింగ్ రోగితే సరిపోతే రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న వ్యక్తిని సంప్రదిస్తారని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ముందస్తు పరీక్షలు నిర్వహించి ఇన్ ఫెక్షన్లు, రక్త సమస్యల వంటివి ఏవైనా ఉన్నాయేమో చూస్తారట. ఆరోగ్యంగా ఉన్నట్టు తేలితే మూలకణాలను తీసుకుంటారని తెలియజేస్తున్నారు. మనిషి బతికుండగా తన అవయవాలేవీ కోల్పోకుండా ఇతరులకు దానం చేసే విధానం ఇదొక్కటే. కళ్లు లేదా కిడ్నీ దానం అనుకోండి... శరీరం నుంచి ఒకదాన్ని తీసి ఇవ్వాలి. అదే లివర్ అయితే చిన్న ముక్కను తీస్తారు. కానీ, మూలకణ దానం కాదు. రక్తదానం లాగా ఇవ్వచ్చు. ఈ మూలకణాలు 3 నెలల్లోనే తిరిగి ఉత్పత్తి అవుతాయి– డా. సూరపనేని ఎస్. రావు, ప్లాస్టిక్ సర్జన్

## దానం ఎలా :

ఒకప్పుడు ఎముక మజ్జను తీసి.. అందులోంచి మూలకణాలను సేకరించే వారు. ఇది కాస్త నొప్పితో కూడుకున్న పద్ధతి. అందుకే, చాలా మంది మూలకణ దానం చేయడానికి భయపడేవారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు కానివారికి ఎముకమజ్జ ఇవ్వటానికి వెనకాడే వారు. కానీ, ఇప్పుడు కాళ్లు, చేతుల్లోని రక్తనాళాల నుంచి తీసిన రక్తం ద్వారానే మూలకణాలను తీసుకునే విధానం (పవతీఅజూష్త్రవతీఖశ్రీ దీశ్రీశీసీ సావఎ జవశ్రీశ్రీ ఐశీఅఫఅశీఅ) వచ్చిందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే ముందుగా దాతకు ఐదు రోజుల పాటు గ్రాన్యులోసైట్ కాలనీ స్టిమ్యులేటింగ్ ఫ్యాక్టర్ (+జఖీ) ఇంజెక్షన్ ఇస్తారట. దీంతో మూలకణాల సంఖ్య బాగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అవి ఎముకమజ్జలో నుంచి బయటకు వచ్చి రక్తంలోకి చేరతాయంటున్నారు. ఐదో రోజున కాళ్లు, చేతుల్లోని రక్తనాళాల ద్వారా మూలకణాలను సంగ్రహిస్తారని పేర్కొంటున్నారు. రక్తాన్ని సేకరించేటప్పుడు ఎఫెరిసిస్ యంత్రం ద్వారా వీటిని వేరు చేస్తారని తెలియజేస్తున్నారు. మిగతా రక్తమంతా తిరిగి దాత శరీరంలోకే వెళ్తుందని వివరిస్తున్నారు. ఇదంతా నాలుగైదు గంటల్లోనే పూర్తి అవుతుందంటున్నారు. ఈ క్రమంలో సేకరించిన మూలకణాలను భద్రపరుస్తారట. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికి ఎక్కిస్తారని చెబుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులైతే తప్ప.. ఎవరు, ఎవరికి మూలకణాలను దానం చేస్తున్నారో తెలిసే అవకాశం లేదంటున్నారు నిపుణులు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పుడో లేదా మరో సందర్భంలోనో దాతలు, గ్రహీతలు కలుసుకునే అవకాశం ఉందని అంటున్నారు. రిజిస్ట్రీలు ప్రపంచ వ్యాప్తంగానూ సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకుంటాయంటున్నారు నిపుణులు. అంటే, హెచ్ఎల్ఏ టైపింగ్ సరిపోతే ప్రపంచంలో ఎక్కడ, ఎవరికి అవసరమైనా మూలకణాలు దానం చేసే అవకాశం లభిస్తుందట.

## రెండు రకాల మూలకణాలు :

తల్లిదండ్రుల అండం, శుక్రకణాల కలయికతో ఏర్పడిన ఒక్క మూలకణం నుంచి దాదాపు 40 ట్రిలియన్ల కణాలు పుట్టుకొస్తాయంటున్నారు నిపుణులు. వీటితోనే శరీరమంతా ఏర్పడుతుందట. అయితే, దాతల మూలకణాలు రోగుల్లో చాలామందికి సరిపోవు అని చెబుతున్నారు. దాతల సంఖ్య పెరిగితే సరిపోయే మూలకణాలు అందుబాటులో ఉండటమూ ఎక్కువతుందని తెలియజేస్తున్నారు. అయితే, రక్తం నుంచి సేకరించిన హీమోపోయెటిక్ స్టెమ్ సెల్స్ కొన్నిసార్లు శరీరం తిరిస్కరించొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీన్ని నివారించడానికి స్టిరాయిడ్లు, కొత్తరకం మందులు తోడ్పడతాయని అంటున్నారు. ఇవి ఒకవేళ పనిచేయకపోతే.. సెన్ కైమల్ స్టెమ్ సెల్స్ అనే మరోరకం మూలకణాలు ఆదుకుంటాయట. ఎముకమజ్జ, కొవ్వు, బొడ్డుతాడు రక్తం నుంచి వీటిని సేకరించాల్సి ఉంటుందని తెలియజేస్తున్నారు. కణజాలాలను మరమ్మత్తు చేయటం వీటి ప్రత్యేకతని చెబుతున్నారు. అందుకే ఇవి డయాబెటిస్, గుండె, కిడ్నీ వైఫల్యం, అల్జీమర్స్, కీళ్ల నొప్పుల వంటి సమస్యల చికిత్సలో ఆశాజనకంగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు. ఒక రకంగా ఇవి ఆయా అవయవాలను పునరుత్తేజితం చేసి, జబ్బులను సమూలంగా నయం చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# "ఆ రెండు" వదిలేస్తే చాలు! - 50-శాతం క్యాన్సర్లకు చెక్!

### క్యాన్సర్ ముప్పు కారకాల్లో పొగాకు, మద్యమే ప్రధానం - డబ్ల్యూహెచ్ఓ అధ్యయనంలో వెల్లడి



ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను క్యాన్సర్ భయపెడుతూనే ఉంది. ఈ విషయంలో మనమేమీ చేయలేమనే భావిస్తుంటారు. కానీ, దీని బారినపడటాన్ని తగ్గించుకోవటానికి చాలా మార్గాలే ఉన్నాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా పది క్యాన్సర్ కేసులలో నాలుగు వరకు నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తాజా అధ్యయనంలో తేలింది. ముఖ్యంగా, పొగాకు, మద్యానికి దూరంగా ఉంటే సుమారు 50 శాతం క్యాన్సర్లను నివారించుకోవచ్చుట. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం! క్యాన్సర్లకు ఆహార అలవాట్లు, జన్యు స్వభావం నుంచి పర్యావరణ కాలుష్యం వరకూ రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి. మనం జన్యు స్వభావాన్ని మార్చలేం కానీ, జీవనశైలిని మార్చుకోవచ్చు. అలాగే, కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు. ఇలాంటి జాగ్రత్తలతో చాలా వరకూ క్యాన్సర్ బారినపడకుండా చూసుకోవచ్చు. ఇదే విషయాన్ని తాజా అధ్యయనం మరోసారి నొక్కి చెప్పింది. ఈ క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా 2022లో మొత్తం 1.87 కోట్ల కొత్త క్యాన్సర్లు నమోదు కాగా, 71 లక్షల క్యాన్సర్లు మార్చుకోదగిన 30 కారకాలతో ముడిపడి ఉందని పేర్కొంది. నివారించుకోదగిన క్యాన్సర్లలో దాదాపు సగం జీర్ణాశయ, ఊపిరితిత్తి, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లేనట. అయితే, మార్చుకోదగిన ముప్పు కారకాల్లో బీడీలు, చుట్టలు, సిగరెట్లు కాల్చటం, మద్యం తాగటం, శరీర ఎత్తు, బరువు నిష్పత్తి తగినంత శారీరక శ్రమ లేకపోవడం, గుట్కా, జర్దా వంటి పొగాకు ఉత్పత్తులు నమలటం, వక్కపొడి తినటం, మహిళలు తమ పిల్లలకు తగినన్ని రోజులు చనుబాలు పట్టకపోవటం, గాలి కాలుష్యం, యూవీ కిరణాల ప్రభావం, ఇన్‌ఫెక్షన్ కారకాలు, పనిచేసే చోట్ల రసాయనాల ప్రభావం వంటివి ఉన్నట్టు పరిశోధకులు గుర్తించారు.

ప్రధానమైనవి పొగాకు, మద్యమే :

జీవనశైలి పరంగా మార్చుకోదగిన క్యాన్సర్ ముప్పు కారకాల్లో పొగాకు, మద్యం అలవాట్లే ముందుంటాయి. 2022లో నమోదైన క్యాన్సర్లలో 15 శాతం పొగ తాగటంతోనే ముడిపడి ఉన్నాయట. ముఖ్యంగా, పురుషులకు ఇది ఎక్కువ ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఆ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా నిర్ధారణ అయిన కొత్త క్యాన్సర్లలో 23 శాతం కేసులకు పొగ తాగటమే ప్రధాన కారణమని తేలింది. ఇదొక్కటే కాదు, గాలి కాలుష్యమూ కూడా ఇందులో భాగమట. కాకపోతే, ఈ సమస్య ప్రాంతాల వారిగా మారిపోతోంది. అలాగే, ప్రవర్తన పరంగా తర్వాత స్థానం మద్యానిదే. నివారించుకోదగ్గ క్యాన్సర్లకు ఈ రెండే దాదాపు 48 శాతం వరకూ కారణమవుతున్నాయని పరిశోధకులు పేర్కొంటున్నారు. కొత్తగా వచ్చే క్యాన్సర్ కేసుల్లో సుమారు 10 శాతం ఇన్ ఫెక్షన్లతో ముడిపడి ఉన్నాయట. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కు దారితీసే హెచ్‌పీవీ ప్రధాన కారణంగా నిలుస్తోంది. అయితే, ప్రస్తుతం దీన్ని నివారించుకోవటానికి టీకా అందుబాటులో ఉంది. పురుషుల్లో జీర్ణాశయ క్యాన్సం ఎక్కువగా కనిపిస్తోంది. దీనికి పొగ తాగటం, పరిశుభ్రత లోపించటం, స్వచ్ఛమైన తాగునీరు అంతగా అందుబాటులో లేకపోవటం కారణమవుతాయట.

మన చేతుల్లో :

నివారించుకోదగిన కారణాలతో ఎంత మేరకు క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందనే అంశాన్ని ఈ అధ్యయనం పరిశీలించింది. ఇందులో పేర్కొన్న ముప్పు కారకాలను నిర్మూలించ కలిగితే 2022లో ప్రతి పది క్యాన్సర్లలో సుమారు నాలుగింటిని నివారించే ఉండేవాళ్లమని పేర్కొంది. అంటే, జీవనశైలి మార్చుకోవడం, పర్యావరణ కాలుష్య కారకాల పట్ల జాగ్రత్తగా ఉండటం, ఇన్ ఫెక్షన్లకు చికిత్స, వృత్తిపర ముప్పులు తగ్గించుకోవడం ద్వారా ఏటా కోట్లాది క్యాన్సర్లకు అడ్డుకునే వీలుండటం గొప్ప విషయం. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# పని ఒత్తిడితో "హై బీపీ" - ఈ జాగ్రత్తలు పాటిస్తే సేఫ్ అంటున్న నిపుణులు!

### పని ప్రదేశంలో దీర్ఘకాలిక ఒత్తిడితో గుండె సమస్యలు - ఇలా చేస్తే బెటర్ అంటున్న నిపుణులు!



టార్గెట్స్, డెడ్ లైన్స్, మీటింగ్స్, అధిక పని గంటలు.. ఇలా రకరకాల కారణాలతో చాలా మంది ఉద్యోగులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. రోజువారి ఒత్తిడి పెరిగితే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో స్ట్రెస్ పెరగడం వల్ల బీపీలో హెచ్చుతగ్గులు ఎక్కువ అవుతాయని చెబుతున్నారు. ఒత్తిడి అధికమైతే శరీరంలో కార్టిసాల్, అడ్రినలిన్ వంటి హార్మోన్ల విడుదల వేగంగా జరుగుతాయంటున్నారు. ఈ క్రమంలో దీర్ఘకాలం ఒత్తిడి వల్ల కలిగే నష్టాలు ఏంటి? పని ప్రదేశంలో ఒత్తడి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం! పని ఒత్తిడి, నిద్రలేమి ఈ రెండు చాలా ప్రమాదకరమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా, హైబీపీతో బాధపడుతున్న ఉద్యోగులు.. దీర్ఘకాల ఒత్తిడికి లోనైతే గుండె సంబంధిత సమస్యలు వచ్చే రిస్క్ మూడు రెట్లు అధికంగా ఉంటాయని ఓ పరిశోధనలో వెల్లడైనట్లు వివరిస్తున్నారు. జర్మనీలోని మ్యూనిచ్ యూనివర్సిటీలో జరిగిన ఈ అధ్యయనంలో దాదాపు 2000 మంది హైబీపీ ఉన్న ఉద్యోగులపై పరిశోధన జరిగిందట. గుండె సమస్యలు, డయాబెటిస్ వంటివి లేకపోయినా పని ఒత్తిడి, నిద్రలేమి వల్ల ఎక్కువ మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఈ అధ్యయనంలో గుర్తించారని.. ఈ విషయాన్ని ఋతీఋతీస నమ్రశ్రీష్త్ర ాబఎశ్రీఅంష్త్రఅఅష్త్ర పేర్కొన్నట్లు వెల్లడించారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవుతున్నారు. ఏదో ఒకదాని గురించి తీవ్రంగా ఆలోచించడం, టెన్షన్ పడుతుండటం వంటివి చేస్తారు. అప్పుడప్పుడు దాని గురించి విపరీతంగా ఆలోచించి తలనొప్పులు తెచ్చుకుంటారు. ఆ తర్వాత వచ్చే మానసిక ఒత్తిడి వల్ల డిప్రెషన్‌కి గురివుతుంటారు. ఇలాంటి వాటి వల్ల స్ట్రెస్ విపరీతంగా పెరిగిపోతుంది. ఆ తర్వాత అనారోగ్య బారినపడుతుంటారు. కొంతమంది లాంగ్ టర్మ్ లో హైబీపీ తెచ్చుకుంటారు. అనంతరం డయాబెటిస్ బారినపడుతుంటారు – డా. కె. ప్రవీణ్ కుమార్, జనరల్ ఫిజిషియన్

స్ట్రెస్ కంట్రోల్ :


ఒత్తిడి నుంచి బయటపడాలంటే నిద్ర చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. కనీసం రోజుకి ఆరు నుంచి ఎనిమిది గంటల పాటు నిద్ర తప్పనిసరిగా ఉండాలని సూచిస్తున్నారు. సరిగా నిద్రపోని వారిలో స్ట్రెస్ లెవెల్స్ అనేవి ఎక్కువగా ఉంటాయని తెలియజేస్తున్నారు. ఒకసారి మనం నిద్రించాక స్ట్రెస్ హార్మోన్ లెవెల్స్ తగ్గుతూ వస్తాయని పేర్కొంటున్నారు. అలాగే, మనం బిజీ లైఫ్ కు అలవాటు పడి బ్రీతింగ్ అనేది సరిగా తీసుకోమని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో సరైన పొజిషన్ లో కూర్చొని కనీసం ఒక ఐదు నిమిషాల పాటు బ్రీతింగ్ ఎక్సర్ సైజ్ చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. ముఖ్యంగా డీప్ బ్రీత్ తీసుకొని ఆ తర్వాత మళ్లీ వదలడం ప్రతిరోజు చేయాలని సలహా ఇస్తున్నారు. దీనివల్ల స్ట్రెస్ చాలా వరకు తగ్గిపోతుందని తెలియజేస్తున్నారు. రోజుకు కనీసం 30 నుంచి 45 నిమిషాల చొప్పున కనీసం వారానికి ఐదు రోజుల పాటు ఏదో ఒక వ్యాయామం తప్పనిసరిగా ఉండాలి. దీనివల్ల మనకి ఎండార్ఫిన్స్ అనే హార్మోన్స్ రిలీజ్ అవుతాయి. అందుకే రోజుకి కొద్దిసేపు నడవడం, జాగింగ్ చేయడం లేదంటే ఏదో రకమైన వ్యాయామం చేస్తే స్ట్రెస్ లెవల్స్ విపరీతంగా తగ్గుతాయి. వ్యాయామం బదులు యోగా కూడా సాధన చేయవచ్చు. దీని వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. కనీసం 20 నిమిషాల పాటు యోగా చేస్తే హెల్త్ బెనిఫిట్స్ చాలానే ఉన్నాయి. అలాగే, మెడిటేషన్ అనేది పూర్తి ఏకాగ్రతతో కనీసం 20 నిమిషాల నుంచి 30 నిమిషాలు పాటు చేస్తే చాలా మంచిదిబిడా. కె. ప్రవీణ్ కుమార్, జనరల్ ఫిజిషియన్

ఇలా చేస్తే సేఫ్ :

ఆఫీస్ లో ఉన్నప్పుడు అధిక ఒత్తిడి అనిపించినప్పుడు వెంటనే రిలాక్స్ అయ్యేందుకు కొన్ని సులభమైన టెక్నిక్స్ ఉన్నాయంటున్నారు నిపుణులు. ఒక నిమిషం పాటు డీప్ బ్రీత్ తీసుకోవాలి. కొద్దిసేపు నడవాలి ఒక గ్లాస్ నీరు తాగడం, కళ్లకు విరామం ఇవ్వడం. మనసుకు హాయిని కలిగించే సంగీతం వినడం లాంటివి చేయాలి. ఇవి వెంటనే మెదడుకు ప్రశాంతతను అందిస్తాయి. ప్రతిరోజు వ్యాయామం చేయడం, సమయానికి నిద్రపోవడం వల్ల కూడా ఒత్తిడి చాలా వరకు తగ్గి హైబీపీ సమస్య అదుపులోకి వస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ఉద్యోగంలో మీరు ఎంత బిజీగా ఉన్నా రోజుల్లో కొద్ది నిమిషాలైనా ఆరోగ్యానికి కేటాయించమని సలహా ఇస్తున్నారు. ఎక్కువసేపు కంప్యూటర్ ముందు పని చేయడం, వర్క్ పైనే ఫోకస్ చేయడం ఇలా నిరంతరం ఒత్తిడితో పని చేయడం వల్ల శరీరంపై అదనపు భారం పడుతుందని దీన్ని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఉష్ణోగ్రత 40డిగ్రీలు మించిందా? - శరీరంలో ఏ అవయవానికి ఎలా నష్టం జరుగుతుందంటే!

### అధిక ఉష్ణోగ్రతల వల్ల అనారోగ్యం జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచన!






దేశంలో చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ మించిపోతున్నాయి. మరికొద్ది రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ క్రమంలో వేసవి తాపం పెరుగుతున్న కొద్దీ శారీరక వ్యవస్థలు, సాధారణం కన్నా ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుందంటున్నారు నిపుణులు. దీనివల్ల తల నుంచి పాదాల వరకూ కీలక అవయవాలపై పెను ప్రభావం పడుతుందని చెబుతున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

40 డిగ్రీలు మించితే :

తీవ్ర వేడి పరిస్థితుల్లో శరీర మూల ఉష్ణోగ్రత కొద్దిసేపు స్థిరంగా ఉంటుంది. ఎక్కువ సేపు అలా గడపటం ప్రమాదకరం కావొచ్చు. 35 డిగ్రీల సెల్సియస్ స్థాయిని దాటితే శ్వాసరేటు పెరుగుతుందట. గుండె వేగంగా కొట్టుకుంటుందంటున్నారు నిపుణులు. దాదాపు 40 డిగ్రీల సెల్సియస్ వద్ద, తనను తాను చల్లగా ఉంచుకోవడానికి శరీరం చాలా కష్టపడాల్సి ఉంటుందని చెబుతున్నారు. శక్తి వినియోగం 35 శాతం పెరుగుతుందట. కళ్లు తిరగడం, స్పృహ కోల్పోవడం, తలనొప్పి, శక్తిహీనత వంటివి తలెత్తవచ్చు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మించితే ఆ ప్రభావం తీవ్రం కావొచ్చుట. అధిక వేడి గుండె జబ్బులు, మధుమేహం, మానసిక ఆరోగ్యం, ఆస్తమా వంటి అంతర్లీన అనారోగ్యాన్ని తీవ్రతరం చేయగలదని పేర్కొంది.

మెదడు :

అధిక ఉష్ణోగ్రత ప్రభావం మెదడుపై ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ఇన్ ఫ్లమేషన్, గందరగోళం, ఆలోచన నెమ్మదించడం, మానసిక స్థితి మారిపోవడం, చికాకు, కోపం, స్పృహ కోల్పోవడం, మూర్ఛ తలెత్తవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అప్పటికే తీవ్ర మానసిక సమస్యలు ఉంటే అవి తీవ్రం కావొచ్చుట. తీవ్ర వేడి తాకిడికి లోనైన వ్యక్తికి సరిగా నిద్రపట్టదు. అలాగే, వడదెబ్బ వల్ల మెదడులో వాపు తలెత్తవచ్చు. కొన్ని కేసుల్లో మూర్ఛ, చిత్త భ్రమలకూ ఆస్కారం ఉంటుంది.

గుండె :

అసాధారణ వేడివల్ల రక్తనాళాలు విచ్చుకుంటాయి. దీనివల్ల బీపీ తగ్గుతుంది. శరీరమంతటికీ రక్తాన్ని చేరవేయడానికి గుండె ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుంది. తీవ్రస్థాయి డీహైడ్రేషన్ తో రక్తం గట్టిపడి, గడ్డకట్టే సమస్యలు పెరుగుతాయంటున్నారు నిపుణులు. ఇది గుండెజబ్బుల ముప్పును పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. పెరిగిన ఉష్ణోగ్రతలు వాసోడైలేషన్‌ను ప్రేరేపిస్తాయి, అంటే వేడిని వెదజల్లడానికి రక్తనాళాలు వెడల్పు అవుతాయి, ఇది రక్తపోటు తగ్గడానికి, రక్త ప్రసరణకు ఆటంకం కలిగించడానికి దారితీస్తుందని పేర్కొంది.

కిడ్నీ :

వడదెబ్బ వల్ల మూత్రం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల ఆక్యూట్ ట్యూబ్యూలర్ నెక్రోసిస్ సమస్య తలెత్తవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వారిలో మూత్రపిండాలు పనిచేయడానికి అవసరమైన స్థాయిలో రక్తం అందదు. చికిత్స చేయకుంటే ఇది కిడ్నీ వైఫల్యానికి దారితీయవచ్చుట.

పేగుల ఆరోగ్యంపై :

సాధారణంగా పుష్కలంగా రక్తన్ని కలిగి ఉండే పేగులకు తీవ్ర వేడివల్ల సరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా, జీర్ణక్రియ, పోషకాలను గ్రహించడం కష్టమవుతుంది.

చర్మం :

తీవ్ర వేడి సమయంలో సూర్యకాంతిలో అతినీలలోహిత కిరణాలు ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల చర్మంలో వృద్ధాప్య ప్రక్రియ వేగవంతం కావొచ్చుట. బ్యాక్టీరియా, ఫంగస్ సంబంధ ఇన్ ఫెక్షన్లు, చెమటకాయలు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు. సూర్యరశ్మికి చర్మం అతిగా స్పందించే సన్ సెన్సిటివిటీకి ఇది దారితీయవచ్చని హెచ్చరిస్తున్నారు. తీవ్రస్థాయి వేడికి గురైతే పునరుత్పత్తి వ్యవస్థపై ప్రభావం పడుతుంది. పురుషుల్లో వీర్యకణాల సమస్యలు రావొచ్చు. మహిళల్లో హార్మోన్లలో అసమతౌల్యత, రుతుక్రమంలో తేడాలు, అండం నాణ్యత తగ్గిపోవడం జరగొచ్చు. రక్తప్రవాహం పెరగడం వల్ల మడమల్లో వాపు తలెత్తవచ్చు. వయోధికులు, చిన్నపిల్లలు, గుండె జబ్బులు, అధిక రక్తపోటు, ఊబకాయం ఉన్నవారు, మూత్ర విసర్జన ఎక్కువ కలిగినవారు, బీపీ మందులు వాడేవారికి వేడి సంబంధ సమస్యలు అధికంగా ఉంటాయట. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

ఆంధ్ర జననాడు

బుధవారం-27 - మే - 2026

# సింహాద్రి సెంటిమెంట్ దేవరకు మళ్లీ రిపీట్ అవుతుందా?



టాలీవుడ్‌లో స్టార్ హీరో సినిమాలకు సంబంధించిన శాటిలైట్ డీల్స్ సాధారణంగా రిలీజ్ కు ముందే పూర్తవుతుంటాయి. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో భారీ హైప్‌తో వచ్చిన సినిమా అయితే టీవీ హక్కుల కోసం ఛానెల్స్ మధ్య గట్టి పోటీ కనిపించడం సహజం. కానీ మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన భారీ సినిమా దేవర విషయంలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా మారింది. థియేటర్ రిలీజ్ అయ్యి దాదాపు రెండేళ్లు దాటుతున్నా ఇప్పటికీ ఈ సినిమా శాటిలైట్ డీల్ అధికారికంగా క్లోజ్ కాలేదన్న వార్త ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరో సినిమాకు ఇంతకాలం శాటిలైట్ పార్టనర్ ఫైనల్ కాకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమేనని సినీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ లేట్ కు మెయిన్ రీజన్ రేట్ వ్యవహారమేననని తెలుస్తోంది. నిర్మాత కళ్యాణ్ రామ్ మొదటి నుంచీ దేవర శాటిలైట్ హక్కులకు భారీ రేటు ఆశించినట్టు చెబుతున్నారు. అయితే ఛానెల్స్ నుంచి వచ్చిన ఆఫర్లు ఆ స్థాయికి చేరకపోవడంతో డీల్ పదేపదే ఆగిపోయిందని టాక్. స్టార్ మా, జీ తెలుగు, జెమిని వంటి ప్రధాన ఛానెల్స్ దేవర రైట్స్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫైనల్ స్టేజ్‌లో ధర విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోయిందని వినికిడి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈటీవీ పేరు రేసులోకి రావడం ఊహించని ట్విస్ట్‌గా మారింది. భారీ ఆఫర్ కాకపోయినా ఒక డీసెంట్ మొత్తాన్ని ప్రతిపాదిస్తూ ఈటీవీ ముందుకు వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఇక ఈ విషయంలో మరో ఇంట్రెస్టింగ్ విషయం సింహాద్రి సెంటిమెంట్. ఎన్టీఆర్‌ను సోలో హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన వేదికల్లో ఈటీవీకి ప్రత్యేక స్థానం ఉంది. ఒక దశలో తారక్ సినిమాల టెలివిజన్ ప్రసార హక్కులను ఈటీవీ వరుసగా సొంతం చేసుకుంది. ఇప్పటికీ సింహాద్రి సినిమా టీవీలో టెలికాస్ట్ అవుతుందంటే ఫ్యాన్స్‌లో స్పెషల్ ఎనర్జీ కనిపిస్తుంటుంది. అల్లరి రాముడు లాంటి సినిమాలు కూడా ఈటీవీ లైబ్రరీలోనే ఉన్నాయి. అందుకే ఇప్పుడు దేవర కూడా అదే ఛానెల్‌కు వెళ్తుందా అనే చర్చ అభిమానుల్లో నాస్టాల్జియా ఫీలింగ్‌ను తెస్తోంది. ఈ నేపథ్యంలో సింహాద్రి సెంటిమెంట్ మళ్లీ రిపీట్ అవుతుందా? అనే కామెంట్లు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే మరోవైపు కొంతమంది అభిమానులు మాత్రం ఈటీవీ ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దేవర నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుండటంతో, అదే స్థాయి బ్రాండ్ ఇమేజ్ ఉన్న ఛానెల్‌లో టెలికాస్ట్ కావాలని వారు కోరుకుంటున్నారు. నెట్‌ఫ్లిక్స్ రేంజ్ సినిమా ఈటీవీలోనా? అనే ప్రశ్నలూ వినిపిస్తున్నాయి. కానీ మీడియా విశ్లేషకులు మాత్రం ఈటీవీని తక్కువ అంచనా వేయొద్దని చెబుతున్నారు. గత కొంతకాలంగా ఓటీటీ, ప్రొడక్షన్, డిజిటల్ విభాగాల్లో దూకుడు పెంచిన ఈటీవీ, ఇప్పుడు క్రేజీ సినిమాల శాటిలైట్ హక్కులపై కూడా దృష్టి పెట్టినట్టు సంకేతాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. మరోవైపు ఈ డీల్ వెనుక స్టార్ మా, జీ తెలుగు, జెమిని, ఈటీవీ మధ్య బ్యాక్‌డోర్ బిడ్డింగ్ కూడా జరిగినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎవరికి దక్కినా దేవర టీవీ ప్రీమియర్ మాత్రం భారీ టీఆర్‌పీ సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఫైనల్ నిర్ణయం మాత్రం నిర్మాత కళ్యాణ్ రామ్ చేతుల్లోనే ఉంది. ఆయన ఈటీవీ ఆఫర్‌ను అంగీకరిస్తారా? లేక ఇంకా పెద్ద డీల్ కోసం వేచిచూస్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశం ఉందని డిజిటల్ మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి.

# చీరకట్టులో సీత అందాలు.. నాకోసమే డిజైన్ చేశారేమో అంటూ!



నాటితరం ఆడియన్స్ లో టాలీవుడ్ జానకమ్మ అంటే అంజలీదేవి గుర్తొచ్చినట్టు.. నేటితరం యువతకు టాలీవుడ్ సీత అంటే వెంటనే గుర్తొచ్చే పేరు మృణాల్ ఠాకూర్.. హను రాఘవపూడి దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా నేరుగా తెలుగులో చేసిన సీతారామం సినిమాలో సీతామహాలక్ష్మి పాత్రలో నటించి ఒదిగిపోయింది. కట్టుబొట్టు అచ్చు మన ఇంటి అమ్మాయిలా కనిపించి అందరి హృదయాలను దోచుకుంది . ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లోనే పాన్ ఇండియా సెలబ్రిటీ అయిపోయిన ఈమె.. కుర్రకారు క్రష్ గా మారిపోయింది. ముఖ్యంగా ఈ సినిమా విడుదలైన సమయంలో చాలామంది అబ్బాయిలు తమ కాబోయే అమ్మాయి ఇలాగే ఉండాలని కోరుకున్న రోజులు కూడా ఉన్నాయి. అలా ఒక్క సినిమాతో ఒక్క పాత్రతో అందరి హృదయాలను దోచుకుంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ.. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్ అని తేడా లేకుండా వరుసగా సినిమాలలో నటిస్తూనే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత బిజీగా మారిపోయింది. ఈ క్రమంలోనే తాజాగా మరో ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది .ఇంస్టాగ్రామ్ వేదికగా హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన చీర కట్టుకొని వయ్యారంగా ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రముఖ డిజైనర్ అర్పిత మెహతా డిజైన్ చేసిన లేత ఆకుపచ్చ రంగు ఎంబ్రాయిడరీ చీర ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్లో అదే ఎంబ్రాయిడరీతో డిజైన్ చేసిన బ్లౌజు ధరించి తన అవుట్ ఫిట్ తో తన లుక్ ను ఫుల్ ఫీల్ చేసుకుంది. ట్రైబ్ అమ్రపాలి జువెలరీతో తన స్టైల్ ను మరింత పెంచుకున్న ఈమె ను ఇంత అందంగా మార్చింది మాత్రం స్నేహల్ అనే చెప్పాలి. ఇక ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ దీపాలి డియోకర్ నేతృత్వంలో తన జుట్టును మరింత అందంగా తీర్చిదిద్దుకున్న ఈమెకి మిస్ బ్లెండర్ మేకప్ అద్దింది. అలా మొత్తానికైతే మృనాల్ ఠాకూర్ లేటెస్ట్ ఔట్ ఫిట్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా రేడియంట్ స్కిన్ తగ్గట్టు ఎలిగేంట్ లుక్ ప్రేక్షకులను విపరీతంగా మెప్పిస్తుంది. పైగా ఈ ఫోటోల కింద క్యాప్షన్ గా ఈ అద్భుతమైన చీరను నాకోసమే డిజైన్ చేశారు అంటూ క్యాప్షన్ జోడించింది..మృణాల్ ఠాకూర్ విషయానికి వస్తే.. 2012లో ముజ్సే కుచ్ కేహేతి అనే హిందీ సీరియల్ ద్వారా నటన రంగంలోకి



అడుగుపెట్టిన ఈమె.. 2014లో విట్టి దండు అనే మరాఠీ చిత్రం ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమైంది. ఇక తర్వాత హిందీ , తెలుగు సినిమాలలో నటించడం మొదలుపెట్టింది. సీతారామం సినిమా తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ చిత్రాలలో నటించిన మృణాల్.. ఈ ఏడాది డెకాయిట్ సినిమాలో నటించి మంచి విజయాన్ని అందుకుంది.. ప్రస్తుతం అల్లు అర్జున్ 22వ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే హిందీలో రెండు చిత్రాలలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ఏది ఏమైనా ఇలా ఒకవైపు సినిమా షూటింగ్ లతో బిజీగా ఉంటూనే మరొకవైపు ఇలా వరుసగా గ్లామర్ వలకబోస్తూ ఆడియన్స్ను కట్టిపడేసే ప్రయత్నం చేస్తోంది.

# ఎపిక్ 'ప్రియసఖి'.. ఆనంద్, వైష్ణవి బ్యూటిఫుల్ కెమిస్ట్రీ చూశారా?

యూత్ ఫుల్ ప్రేమకథలంటే తెలుగు ప్రేక్షకులకు ఎప్పుడూ ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. ఇప్పుడు అదే లిస్ట్ లోకి చేరేందుకు సిద్ధమవుతోంది ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్ చిత్రం. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న ఆ సినిమా నుంచి తాజాగా విడుదలైన రెండో సింగిల్ ప్రియసఖి సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. మెలోడీ, విజువల్స్, లిరిక్స్ కలిసి ఆ పాటను యూత్ కు దగ్గర చేస్తున్నాయి. 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ వెబ్ సిరీస్ తో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ఆదిత్య హాసన్ ఆ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ సాంగ్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇప్పుడు ప్రియసఖి పాట ఆ అంచనాలను మరింత పెంచింది. 'జీవితాన్ని మార్చేశావే బుజ్జి నెమలి.. స్వర్గంలోతూ చూపించావే పూల కడలి' వంటి లైన్స్ తో సాగిన పాటలో ప్రేమలో పడిన ఓ యువకుడి మనసును ఎంతో అందంగా చూపించారు. తన మనసులోని భావాలను బయటకు చెప్పలేక మౌనంగా ప్రేమను దాచుకునే యువకుడి ఎమోషన్ ను సాంగ్ లో స్ట్రాంగ్ గా చూపించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆ పాటకు సురేష్ బనిశెట్టి అందించిన లిరిక్స్ ప్రధాన ఆకర్షణగా మారింది. 'సూర్యుడు ఎరుగని కొత్త కాంతి ఇది.. చంద్రుడు చూడని కొత్త వెన్నెల ఇది' వంటి లైన్స్ వినేవారిని వెంటనే ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ పదాలతో డీప్ ఫీలింగ్ ను చెప్పడంలో ఆయన మరోసారి తన ప్రత్యేకతను చూపించారు. సింగర్ కేఎస్ హరిశంకర్ తన స్మూత్ వాయిస్ తో పాటకు మరింత అందం తీసుకొచ్చారు. ఆయన వాయిస్ లోని ఎమోషనల్ టచ్ కారణంగా పాట మెల్లగా మనసులోకి




వెళ్లిపోతుంది. మెలోడీ ప్రేమికులకు సాంగ్ రిపీట్ మోడ్ లో వినిపించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇక సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ మరోసారి తన మ్యూజికల్ మ్యాజిక్ ను చూపించారు. సాఫ్ట్ ఇన్స్ట్రుమెంట్స్, ఫ్రెష్ ట్యూన్ తో ఒక పీస్ ఫుల్ ఫీల్ ను సృష్టించారు. గిటార్స్, ఫ్లూట్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అన్నీ పాట మూడ్ కు తగ్గట్టుగా ఉండటం విశేషం. వోకల్స్‌ను ఎక్కడా మింగేయకుండా మ్యూజిక్ ను సున్నితంగా డిజైన్ చేయడం పాటకు పెద్ద ప్లస్ గా మారింది. విజువల్ గా కూడా ప్రియసఖి ఆకట్టుకుంటోంది. లండన్‌లోని అందమైన లొకేషన్స్ లో పాటను చిత్రీకరించారు. కలర్ ఫుల్ ఫ్రేమ్స్, క్లీన్ విజువల్స్, రిచ్ సినిమాటోగ్రఫీ సాంగ్ కు ఫ్రెష్ లుక్ తీసుకొచ్చాయి. ముఖ్యంగా ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మధ్య కనిపించిన కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. బేబీ తర్వాత ఆ జంట మళ్లీ కలిసి నటించడం కూడా సినిమాపై ఆసక్తి పెరగడానికి కారణమైంది. ఇద్దరి స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ కనెక్ట్ మరోసారి ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేలా కనిపిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఆ సినిమా జూలైలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏదేమైనా ప్రియసఖి సాంగ్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్ యూత్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తున్నట్లు కనిపిస్తోంది.


# దీవాన 'తెల్ల పోరి'.. చిన్న ప్రోమోతోనే హైప్ పెంచేలా..





యంగ్ హీరో హర్షిత్ రెడ్డి నటిస్తున్న అప్ కమింగ్ మూవీ దీవాన ప్రస్తుతం యూత్ లో మంచి ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ఫస్ట్ సింగిల్ కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ రాగా.. ఇప్పుడు రెండో పాట ప్రోమో కూడా నెట్టింట ట్రెండ్ అవుతోంది. తెల్ల పోరి పేరుతో విడుదల చేసిన ఆ చిన్న ప్రోమో ఇప్పుడు నెటిజన్లతో పాటు మ్యూజిక్ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. శుభం సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న హర్షిత్ రెడ్డి లీడ్ రోల్ లో నటిస్తుండగా.. స్నేహ మణిమేగలై హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహిస్తున్న ఆ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు.

ప్రేమ కథా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఆ సినిమాపై మొదటి నుంచే యూత్ ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఇది ప్రేమ అంటూ సాగే పాట మంచి రెస్పాన్స్ అందుకుంది. సింగర్ కార్తీక్ ఆలపించిన ఆ మెలోడీ సాంగ్ యూట్యూబ్ లో మిలియన్ల వ్యూస్ దక్కించుకుంది. ముఖ్యంగా లవ్ ఫీల్ ను స్మూత్ గా చూపించిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీంతో సినిమాకి మ్యూజికల్ గా మంచి బజ్ ఏర్పడింది. ఇప్పుడు విడుదలైన తెల్ల పోరి సాంగ్ ప్రోమో మాత్రం స్పెషల్ టోన్ లో ఉండడం విశేషం. క్రేజీ బాయ్, క్రేజీ లవ్, క్రేజీ లిరిక్స్ అంటూ అంటూ మేకర్స్ రిలీజ్ చేసిన సెకెండ్ సాంగ్ ప్రోమోలో యూత్ కు కనెక్ట్ అయ్యే ఫన్నీ, క్రింజ్ స్టైల్ లిరిక్స్ వినిపిస్తున్నాయి. చిన్న ప్రోమో అయినప్పటికీ పాటలోని బీట్, కంపోజింగ్, వాయిస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా తెల్ల పోరి అంటూ వచ్చే హుక్ లైన్ కు ఫుల్ గా రీల్స్ క్రియేట్ అవ్వడం పక్కా అని చెప్పాలి. ఆ పాటకు సంగీతం అందించడంతో పాటు లిరిక్స్ కూడా ఈశ్వర్ చంద్ రాశారు. ఆయనే సాంగ్ ను ఆలపించారు కూడా. యూత్ పల్స్ కు తగ్గట్టుగా ఫన్నీ స్టైల్ లో కంపోజ్ చేసిన విధానం అందరినీ ఆకట్టుకుంటోంది. సోషల్ మీడియాలో చాలా మంది ఆ ప్రోమోను ఫన్ లవ్ సాంగ్ గా కామెంట్ చేస్తున్నారు. మరోవైపు దీవాన సినిమా పోస్టర్లు కూడా ఆసక్తి పెంచుతున్నాయి. ముఖ్యంగా ఇది వన్ సైడ్ లవ్ స్టోరీలోని మ్యాడ్ నెస్ ను చూపించే కథగా ఉండబోతుందని అర్థమవుతోంది. యూత్ లో ఉండే లవ్, అట్రాక్షన్, ఎమోషన్స్ ను కొత్త తరహాలో చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక దీవాన సినిమాను గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ వరల్డ్ వైడ్ గా జూన్ 19న గ్రాండ్ గా విడుదల చేయనుంది. ఇప్పటికే ఏర్పాట్లు కూడా చేస్తోంది. అయితే టీజర్, పాటలు మంచి స్పందన తెచ్చుకుంటుండటంతో.. రిలీజ్ సమయానికి మూవీపై మరింత హైప్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే మే 28న రానున్న సెకెండ్ సింగిల్ తెల్ల

# సూర్యోదయం వేళ గ్లామర్ టచ్ తో ఆకట్టుకుంటున్న నయనతార!



సౌత్ లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రస్తుతం సమ్మర్ స్పెషల్ సందర్భంగా తన ఫ్యామిలీతో కలిసి ఇటలీకి వెళ్ళింది. విదేశీ వీధుల్లో విహరిస్తూ వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా అక్కడి నుంచి రోజుకొక ఫోటోషూట్ తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇక అందులో భాగంగానే ఇప్పుడు మరోసారి లేటెస్ట్ అవుట్ ఫిట్ తో మరో కొత్త వెకేషన్ నుంచి ఫోటోలు షేర్ చేసి అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అందులో భాగంగానే తాజాగా విహార యాత్రలో భాగంగా ఇటలీలోని అద్భుతమైన వాస్తు శిల్పానికి ప్రసిద్ధి చెందిన వెనిస్ నగరంలో సందడి చేస్తోంది. ఇక అక్కడ సూర్యోదయం సమయంలో గ్రాండ్ కెనాల్ వైపు చూస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. అలాగే తన భర్త విగ్నేష్ శివన్ .. పిల్లలు ఉయిర్, ఉలగ్ లతో కలిసి సూర్యోదయాన్ని ఎంజాయ్ చేస్తున్న క్రేజీ ఫోటోలను కూడా ఆమె



షేర్ చేసింది. ఇక ఈ ఉదయపు సూర్యకిరణాల సాక్షిగా ఈ అందమైన కుటుంబం దిగిన ఫోటోలు నెటిజనులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయ్. ఇక ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో పర్ఫెక్ట్ ఫ్యామిలీ గోల్స్ అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఫ్యామిలీ కోసం సమయాన్ని కేటాయించే అతి తక్కువ మంది సెలబ్రిటీలలో నయనతార ఎప్పుడు ముందు వరుసలో ఉంటుంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక నయనతార విషయానికి వస్తే.. తమిళ్, తెలుగు చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకొని.. తన అద్భుతమైన నటనతో సౌత్ లేడీ సూపర్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్న ఈమె నేడు బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తూ మరింత బిజీగా మారిపోయింది. ఇక అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో భాషతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ అలరిస్తున్న నయనతార.. అటు తన భర్త ప్రముఖ డైరెక్టర్ విగ్నేష్ శివన్ తో కలిసి సినిమాలను కూడా రౌడీ పిక్చర్స్ అనే బ్యానర్ పై నిర్మిస్తూ నిర్మాతగా కూడా బిజీగా మారింది .నటిగా నిర్మాతగా మాత్రమే కాకుండా పలు బ్రాండ్ ఎండార్స్మెంట్లకు కూడా పనిచేస్తోంది. ఇక ఇన్స్టాగ్రామ్ ద్వారా నిత్యం యాక్టివ్ గా ఉంటూ పలు రకాల ఫోటోలు షేర్ చేస్తూ ఇక్కడ కూడా ఆదాయాన్ని పెంపొందించుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. నయనతార సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన మన శంకర్ వరప్రసాద్ గారు సినిమాలో హీరోయిన్గా నటించి మంచి విజయాన్ని దక్కించుకుంది. అలాగే మమ్ముట్టి, మోహన్ లాల్ కాంబినేషన్లో వచ్చిన పేట్రియాట్ సినిమాలో కూడా నటించింది. అంతేకాదు మూకుత్తి అమ్మన్ 2 సినిమాతో పాటు గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో యష్ హీరోగా నటిస్తున్న టాక్సిక్ సినిమాలో యష్ కి సోదరి పాత్రలో నటిస్తోంది . ఇలా ప్రస్తుతం గ్యాప్ లేకుండా వరుస సినిమాలలో నటిస్తూ మరింత బిజీగా మారింది ఈ ముద్దుగుమ్మ . ప్రస్తుతం సమ్మర్ కావడంతో తన సినిమా షూటింగ్లకు బ్రేక్ ఏర్పడడం వల్లే ఇలా ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కి వెళ్ళింది.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M.